



# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229








ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 20 ఎడిటర్ : పాలగోని రాజేష్ ఆదివారం 16 -03-2025 పేజీలు : 8 వెల : 4-00


### ఇష్టం వచ్చినట్లు ప్రచారం చేస్తున్న వారిని

# సహించేది లేదు

- ఆడవాళ్లపై పెయిడ్ ఆర్టిస్టులతో నీచభాష మాట్లాడిస్తారా?
- తెలంగాణలో ఎప్పుడూ లేని పైశాచిక సంస్కృతి తెచ్చారు
- సమాజానికి ఇదో చీడ పురుగులా మారే ప్రమాదం
- సోషల్ మీడియా నియంత్రణకు అవసరమైతే చట్టం
- జర్నలిస్టు ముసుగేసినా క్రిమినల్‌గానే చూస్తాం
- అసెంబ్లీలో సీఎం రేవంత్ ఫైర్
- దుబాయ్ గుట్టు తన దగ్గర ఉందని హెచ్చరిక

హైదరాబాద్, **సాయి సూర్య:** యూట్యూబ్, సోషల్ మీడియాను అడ్డం పెట్టుకుని, జర్నలిస్టుల ముసుగు వేసుకొని తన కుటుంబంపై నీచమైన భాష వాడుతూ ఇష్టం వచ్చినట్లు ప్రచారం చేస్తున్న వారిని సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. అలాంటి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. కిరాయి మూకలను అడ్డం పెట్టుకొని పథకం ప్రకారం చేపడుతున్న ప్రచారం వెనుక కేసీఆర్ కుటుంబం ఉందని, ఆయనే వాళ్లను అదుపులో పెట్టుకోవాలని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఇలాంటి పైశాచిక పోకడలను ప్రోత్సహిస్తే ఎవ్వరినీ వదిలేది లేదని, ఉప్పు పాతర వేయడం ఖాయమని పరోక్షంగా కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తన ఓపిక నశించిందని తెలిస్తే లక్షల మంది అభిమానులు రోడ్ల మీదకు వచ్చి ఒక్కొక్కడినీ గుడ్డలూడదీసి కొడతారని హెచ్చరించారు. ప్రజాజీవితంలో ఉన్న వారిని నీచమైన భాషతో మానసికంగా దెబ్బతీసి ప్రయోజనం పొందా లని చూస్తున్న వారికి చెక్ చెప్పడం కోసం అవసరమైతే చట్టాన్ని సవరిస్తామని శనివారం సభాముఖంగా ప్రకటించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ముఖ్యమంత్రి సభలో



సుదీర్ఘంగా ప్రసంగిం చారు. ఈ సందర్భంగా ఆయన తన ఇంటి ఆడపడుచులను నీచమైన భాషలో నిందిస్తూ మాట్లాడించి, వాటిని ఆడపిల్లల సోషల్ మీడి యా ఖాతాల ద్వారా పోస్టింగులు చేయిం చడంపై తీవ్ర భావోద్వేగంతో స్పందించారు.

# 15 నెల్లో రెండుసార్లు హాజరు

## 57లక్షల జీతం మాత్రం జమ

## కెసిఆర్ గైర్హాజరుపై రేవంత్ మండిపాటు

## సభకు వచ్చి చర్చల్లో పాల్గొనాలని సూచన


## రేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా మండలిలో బిఆర్ఎస్ వాకౌట్

హైదరాబాద్,**సాయి సూర్య** 15 నెలలుగా అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకు ండా జీతభత్యాలు పొందుతున్న ఏకైక ప్రతిపక్షనేత కెసిఆర్ అని సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై తెలంగాణ శాసన మండలిలో సీఎం రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. కేసీఆర్ వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్నారా? లేక వర్క్ ఫ్రమ్ ఫామ్‌హౌసా? అంటూ ఎద్దేవా చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సమాధానం చెబుతూ.. ఎమ్మెల్యేగా కేసీఆర్ ఇప్పటివరకూ రూ. 57 లక్షల జీతం తీసుకుని కేవలం రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని మండిపడ్డారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ. .'కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని, అసెంబ్లీకి రావాలని కోరుతున్నా. నిద్రపోయే వారిని లేపొచ్చు కానీ.. నటించే వారిని లేపలేం. సభకు వచ్చి కేసీఆర్ విలువైన సూచనలు ఇవ్వాలి. ఆయన సభకు రాకుండానే లక్షల రూపాయలు జీతంగా తీసుకుంటున్నారు. అసెంబ్లీకి కేసీఆర్ రారు.. ఆయన తన నియోజకవర్గంలోనూ క్షేత్రస్థాయిలో పర్యటించరని అన్నారు. . రైతుల ఆత్మహత్యలకు వారి అప్పులే ప్రధాన కారణం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి



వచ్చిన ఏడాదిలోనే రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేశాం. ఆరు నెలల్లోనే రూ. 25 వేల కోట్ల రుణమాఫీ కింద చెల్లించాం. అన్నదాతలకు క్వింటాల్ వరికి రూ. 500 బోనస్ ఇస్తున్నాం. కాళేశ్వరం నుంచి చుక్క నీరు రాకుండానే 1.57 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాంధించాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టింది కాళేశ్వరం కాదు.. కూలేశ్వరం అని ప్రజలే అంటున్నారు. కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే రైతులకు నీరిస్తున్నాయి. ఎన్నికల కోడ్ సాకుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వలేదు. భూమి లేని రైతు కూలీలకు ఆత్మీయ భరోసా ఇచ్చాం.

## కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు అన్యాయం : హరీశ్‌రావు



సాయి సూర్య హైదరాబాద్,మార్చి15 కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు నాటి నుంచి నేటి వరకు అన్యాయమే జరిగిందని, ఇప్పుడు జరుగుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెం బ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని హరీష్‌రావు ధ్వజమెత్తారు.

మిగతా 2లో

### సునీతా విలియమ్స్‌కు

# లైన్ క్లీచర్

### రోదసీలోకి దూసుకెళ్లిన ఫాల్కన్



సాయి సూర్యవాషింగ్టన్,మార్చి15 మూడోసారి రోదసీలోకి వెళ్లి అంతరిక్షకేంద్రంలోనే చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ త్వరలోనే భూమ్మీద కాలుమోపే దిశగా అడుగులు పడ్డాయి. నాసా-స్పేస్ ఎక్స్‌లు తాజాగా క్రూ-10 మిషన్‌ను చేపట్టాయి. నలుగురు వ్యోమగాములతో కూడిన ఫాల్కన్ 9 రాకెట్ భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం 4.33 గంటలకు కెన్నడీ స్పేస్‌సెంటర్ నుంచి నింగిలోకి తీసుకెళ్లింది. దాదాపు తొమ్మిది నెలలుగా సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్‌అంతరిక్ష కేంద్రం లోనే ఉంటున్న విషయం తెలిసిందే. వారిని భూమిపైకి తీసుకొచ్చేందుకు మూడు రోజుల క్రితం క్రూ-10 మిషన్ ను చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. అయితే చివరి నిమిషంలో సాంకేతిక కారణాలతో ఆ ప్రయోగాన్ని నిలిపేశారు. తాజాగా వారిని తీసుకొచ్చేందుకు మళ్లీ

మిగతా 2లో

# తప్పుని నిరూపిస్తే రాజీనామా

- అక్కసుతోనే సీఎం దిగజారుడు మాటలు
- అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ ముఖ్యమంత్రి రేవంత్
- రుణమాఫీపై ఆర్థికమంత్రి భట్టివి తప్పుడు లెక్కలు
- బీఆర్ఎస్ హయాంలోనే రైతులకు అధిక లబ్ధి



హైదరాబాద్‌సాయి సూర్య

పదవులను త్యజించి, 14 ఏండ్లు పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసహనంతో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. 4 కోట్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన ఆ మహానేత చావును రేవంత్ కోరుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. అక్కసు, అభద్రతాభావంతోనే దిగజారి జుగుప్సాకరంగా మాట్లాడుతున్నారని, ఇందుకు నిరసనగానే సీఎం ప్రసంగాన్ని బహిష్కరించామని చెప్పారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌తో కలిసి వేముల మాట్లాడారు. అసెంబ్లీలో సభాపక్షనేతకు ఎంతటి గౌరవముంటుందో ప్రతిపక్ష నేతకు



కూడా అంతే గౌరవం ఉంటుందని చెప్పా రు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు ప్రతిపక్ష నేతకు సరైన చాంబర్ కేటాయిం చకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నదని దుయ్య బట్టారు. ఫిరాయించిన ఎమ్మెల్యేను పీఏసీ చైర్మన్‌గా నియమించి కుసంస్కారాన్ని చాటుకున్నదని దుయ్యబట్టారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ లేవనెత్తిన ఏ ఒక్కప్రశ్నకు కూడా ముఖ్యమంత్రి, మంత్రులు సమాధానాలు చెప్పకుండా దాటవేశారని విమర్శించారు.

### ఓటర్-ఆధార్ కార్డు

# సీడింగ్‌పై సీఈసీ చర్చలు

న్యూఢిల్లీ, **సాయి సూర్య:**ఓటరు ఐడీల్లో జరిగిన అవకతవకల ఆ సమస్యను పరిష్కరించేందుకు భారత ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి, లెజిస్లేటివ్ సెక్రటరీతో పాటు యూఐడీఏఐ సీఈవోతో భేటీకానున్నారు. ఓటరు ఐడెంటిటీ కార్డును.. ఆధార్ కార్డుతో అనుసంధానం చేయాలన్న అంశంపై చీఫ్ ఎలక్షన్ కమీషనర్ నిర్ణయం తీసుకోనున్నారు. ఎలక్టోరల్ డేటాలో జరుగుతున్న అక్రమాలకు చెక్ పెట్టే ఆలోచనతో ఓటరు-ఆధార్ కార్డు సీడింగ్ గురించి చర్చించనున్నారు. అయితే వాలంటరీ పద్ధతిలో ఆధార్ డేటాబేస్‌తో ఓటరు ఐడీలను సీడింగ్ చేసే అవకాశం ఇప్పటికే ఉన్నది. కానీ అక్రమాలు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో.. ఈ ప్రక్రియను కచ్చితంగా పాటించే రీతిలో చర్యలు చేపడుతున్నారు. ఉడాయ్ సీఈవోను కూడా చీఫ్ ఎన్నికల అధి కారి ఈ అంశంపై కలవనున్నారు. ఇటీవల ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో .. ఓటరు రోల్స్‌లో భారీగా అక్రమాలు జరిగినట్లు ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపించింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో





విజయం సాధించేందుకు బీజేపీ ఓటర్ జాబితాలను మార్చేసినట్లు ఆమ్ ఆద్మీ ఆరోపించింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓటర్ల జాబితా నుంచి పేర్లను ఈసీఐ తొలగించినట్లు కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది.

# సునీతా విలియమ్స్‌కు లైన్ క్లీచర్

## రోదసీలోకి దూసుకెళ్లిన ఫాల్కన్



(మొదటి పేజీ (తరువాయి)

డ్రాగన్ క్యాప్సుల్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లిన వారిలో అన్నె మె÷–లకెయిన్, నికోల్ అయర్స్, టకుయా ఒనిషి, కిరిల్ పెస్కోవ్ వ్యోమగాములు ఉన్నారు. 2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక స్టార్‌లైనర్‌లో ఐఎస్ఎస్‌కు సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్‌లు చేరుకున్నారు. స్టార్‌లైనర్‌లో సమస్యలు తలెత్తడంతో వారు లేకుండానే అది భూమిపైకి చేరింది. దీంతో వారిని తీసుకురావడానికి పలు అవాంతరాల దాదాపు తొమ్మిది నెలల తర్వాత నలుగురు వ్యోమగాములను ఐఎస్ఎస్‌కు పంపించారు.

# బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నాం

## జాకీ పెట్టిలేపినా బీఆర్ఎస్ లేవదు : బండిసంజయ్



కరీంనగర్,మార్చి15 రాష్ట్రంలో పాలన అదుపు తప్పిదని.. కాంగ్రెస్‌కు పాలన చేతకావడం లేదని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. బీజేపీ నేత రాజాసింగ్ కామెంట్స్‌పై బండి సంజయ్ స్పందించారు. బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీల మధ్య రహస్య సమావేశాలు జరిగి ఉండవచ్చని చెప్పారు. రాజాసింగ్ చేసిన కామెంట్లను తాను చూడలేదని బండి సంజయ్ అన్నారు. శనివారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. బీజేపీకి ఎవరితోనూ రహస్య ఎజెండాలు, సమావేశాలు ఉండవని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు.. బీజేపీని అడిగే ఇచ్చారా అని ప్రశ్నించారు. పంటలు ఎండుతుంటే కాంగ్రెస్‌కు పట్టదా అని నిలదీశారు. బీఆర్ఎస్‌ను జాకీ పెట్టి లేపినా ఇక లేవదని విమర్శించారు. డిలీమిటేషన్‌పై ఎలాంటి నిర్ణయం జరగలేదని అన్నారు. ఒక వర్గం, ప్రాంతం కోసం కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోదని తేల్చిచెప్పారు. కేంద్రం ప్రకటన చేయకముందే ప్రతిపక్షాలు హడావుడి చేస్తున్నాయని అన్నారు. హైదరాబాద్ డ్రగ్స్‌కు అడ్డాగా మారిందని బండి సంజయ్ ఆరోపించారు.

# రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు

## రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే అసదుద్దీన్ దేశం వదిలిపోయేలా చేస్తామని ఘాటు వ్యాఖ్యలు



హైదరాబాద్,మార్చి15: బీజేపీ గోషామ హల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశా రు. తెలంగాణ లో బీజేపీ అధికా రంలోకి వస్తే ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ దేశం వదిలిపోయేలా చేస్తామని హెచ్చరించారు. లేదా నేను బీజేపీలో జాయిన్ అవుతానని అసదుద్దీన్ ఒవైసీ తమ నేతల కాళ్లు పట్టుకుంటారని ఎద్దేవా చేశారు. రంజాన్ సందర్భంగా అసదుద్దీన్ ఒవైసీ లేనిపోని కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు. యూపీ తరహాలో తెలంగాణలో కూడా జమ్మికి నమాజ్ చేస్తే బాగుంటుంది అన్న యోగి ఆదిత్య నాథ్ మాటలకు అసదుద్దీన్ ఓవైసీకి కౌంటర్ ఇచ్చారు. నిన్న హెూలీ ప్రశాంతంగా జరగకుడదని అసద్దుద్దీన్ ఒవైసీ కుట్ర చేశారని ధ్వజమెత్తారు. కమ్యూనల్ వయొలెన్స్ చేసి రాజకీయ లబ్ధి పొందాలని అసదుద్దీన్ ఒవైసీ చూస్తున్నారని రాజాసింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అసదుద్దీన్ ఒవైసీ మెంటల్ అయిపోయిండు.. రేవంత్ రెడ్డి గారు మీ కొత్త దోస్తులకు మెంటల్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ చేపియండి' అని రాజాసింగ్ సెటైర్లు గుప్పించారు.

# కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు అన్యాయం : హరీశ్‌రావు

(మొదటి పేజీ (తరువాయి)

కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల 299 టీఎంసీల నీటి పంపకాలు చేశారని చెప్పారు. 299 టీఎంసీల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవని తెలిపారు. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్‌చావును సీఎం రేవంత్ రెడ్డి కోరుకున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీష్‌రావు చిట్‌చాట్ చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టిన కేసీఆర్ చావు కోరుకోవడం తప్పు.. అందుకే అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి స్పీచ్‌ను బహిష్కరించామని హరీష్‌రావు అన్నారు. తెలంగాణలో ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి..299 టీఎంసీల నీరు తాత్కాలికంగా కేటాయించారని హరీష్‌రావు గుర్తుచేశారు. ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెస్‌దేనని విమర్శించారు. ఢిల్లీకి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ వెళ్లారని.. నీటి కేటాయిం పులపై చర్చించారని చెప్పారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా ఎందుకు ఒప్పుకుని వచ్చారని హరీష్‌రావు ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు కోసం పీజేఆర్ కొట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పదవుల కోసం పెదవులు మూసుకున్నారని ఆరోపణలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఒక్క రోజు కూడా వ్యతిరేకించలేదని.. 40 రోజులు అసెంబ్లీని స్థంభింపజేశామని గుర్తుచేశారు. తెలంగాణ కోసం తాము ఆ రోజు ఆరు మంత్రి పదవులు వదులుకున్నామని చెప్పారు. మంత్రి ఉత్తమ్ ఏపీ సీఎం చంద్రబాబు దగ్గరకు వెళ్లి భోజనం చేసి వచ్చారు.. కృష్ణ నీటిలో తెలంగాణకు అన్యాయం చేశారని హరీష్‌రావు మండిపడ్డారు. ఆ తర్వాత ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రీశైలం ఖాళీ చేసే లాగా ద్రోహం చేశారని హరీష్‌రావు విమర్శించారు. సెక్షన్ 3ను సాధించింది కేసీఆర్ అని గుర్తుచేశారు. 573 టీఎంసీల నీళ్లు సెక్షన్ 3 ద్వారా తెచ్చింది తామేనని చెప్పారు. ద్రోహ చరిత్ర ఉత్తమ్‌ది.. త్యాగ చరిత్ర బీఆర్ఎస్‌ది అని ఉద్ఘాటించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై స్టే తెచ్చింది బీఆర్ఎస్ అని



తెలిపారు. నల్గొండలో పంటలు ఎండిపోవడానికి కాంగ్రెస్ కారణం.. కృష్ణ నీళ్లను సముద్రంలో కలిపారని ధ్వజమెత్తారు. కేసీఆర్ సీతారామ ప్రాజెక్టు కట్టడం వల్ల ఖమ్మం జిల్లాకు నీళ్లు ఇవ్వగలిగామని గుర్తుచేశారు. హుజూర్ నగర్‌ను ముంపునకు గురి చేసి ఆంధ్రాలో మూడో పంటకు నీళ్లు ఇచ్చారని ఆరోపించారు. పులిచింతల నిర్వాసితులకు వందల కోట్ల రూపాయలు ఇచ్చి కాపాడుకున్నామని హరీష్‌రావు పేర్కొన్నారు.

# బాల్కొండలో రైతులకు రుణమాఫీ కాలేదు : వేముల

హైదరాబాద్,మార్చి15

తెలంగాణ అసెంబ్లీలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యుల మధ్య వాడీవేడి చర్చ జరుగుతోంది. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి సంబంధించిన చర్చలో పాల్గొన్న బీఆర్ఎస్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి.. ప్రభుత్వం చెబుతున్నట్టుగా రాష్ట్రంలో ఎక్కడా పూర్తి రుణమాఫీ కాలేదని అన్నారు. దీనికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందిస్తూ తాము పూర్తిస్థాయిలో రుణమాఫీ చేశామని, లెక్కలతో సహా వెల్లడిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గం అంశాన్ని భట్టి ప్రస్తావించారు. బాల్కొండలో కూడా పూర్తిస్థాయిలో రుణమాఫీ అయ్యిందన్నారు. దీనిపై బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తన నియోకవర్గంలో మొత్తం 51 వేల మంది రైతులకు రుణమాఫీ జరగాల్సి ఉంటే కేవలం 20 వేల మందికే రుణాలు మాఫీ చేశారని చెప్పారు. ఇంకా 31 వేల మందికి రుణమాఫీ కాలేదని అన్నారు. అంతేగాక బీఆర్ఎస్ హయాంలో రెండు విడతల్లో చేసిన రుణమాఫీ కంటే ఇప్పటి కాంగ్రెస్ సర్కారు చేసిన రుణమాఫీ చాలా తక్కువగా ఉందని విమర్శించారు. నేను చెప్పింది అవాస్తవమైతే చర్చకు ఇచ్చే సమాధానంలో ఆ విషయాన్ని ప్రస్తావించాలని



అన్నారు. రుణమాఫీ అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయడంతో కాంగ్రెస్ సభ్యులు ఎదురుదాడికి దిగారు. మీ హయాంలో ఏం చేశారని ప్రశ్నంచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ తీరును వేముల ఎద్దేవా చేశారు. మేం ఏం చేశామనేది గతమని, మీరేం చేస్తున్నారో చెబుతుంటే మా మీద ఏడవడం దేనికని ప్రశ్నించారు. మీరు అధికారంలోకి వచ్చి 17 నెలలు పూర్తయ్యిందని, 17 నెలలుగా మా మీద ఏడుస్తూనే ఉన్నారని, ఇంకెన్నాళ్లు ఏడుస్తారని..? వ్యంగ్యంగా ప్రశ్నించారు.

# గుత్తా సుఖేందర్‌రెడ్డి అసహనం





హైదరాబాద్,మార్చి15 శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శనివారం సభలో అసహనం ప్రదర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుపై కోపాన్ని చూపించారు. 'ఏందయ్యా నీ లొల్లి.. రోజూ న్యూసెన్స్ చేస్తున్నావ్..' అంటూ గద్దింపు ధోరణిలో మాట్లాడారు. సాటి సభ్యుల ముందు తాతా మధును అగౌరవపరిచారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తీరును బీఆర్ఎస్ పార్టీ తప్పుపట్టింది. సభలో ఛైర్మన్ సుఖేందర్‌రెడ్డి తమ సభ్యుడిని ఉద్దేశించి న్యూసెన్స్ అనే పదం వాడటం కరెక్టు కాదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. దీనిపై ఆమె మండలిలో మాట్లాడుతూ.. సభలో మా సభ్యుడిని ఉద్దేశించి మీరు న్యూసెన్స్ అనే పదం వాడారని, తాను మీకు చెప్పేందుకు పెద్దదాన్ని కాదని, ఆ పదాన్ని దయచేసి రికార్డుల నుంచి తొలగించాలని కోరారు.

కాగా, మండలి ఛైర్మన్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మీడియా సమావేశం పెట్టనున్నట్లు తెలిసింది. మీడియా సమావేశం పెట్టి స్పీకర్ తీరును విమర్శించనున్నట్లు సమాచారం.

# సెంట్రల్ యూనివర్సిటీ భూములు విక్రయిస్తే ఊరుకోం – ఆర్.కృష్ణయ్య



హైదరాబాద్,మార్చి15: సెంట్రల్ యూనివర్సిటీ భూములను విక్రయిస్తే అడ్డుకుంటామని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. ప్రభుత్వం నిర్వహించే వేలంలో ఎవరూ పాల్గొనవద్దని, ఆ భూములను కొనుగోలు చేస్తే అందులో అడుగుపెట్టనీయబోమన్నారు. భూముల విక్రయంపై ప్రధాని మోదీకి ఫిర్యాదు చేస్తామన్నారు. భూముల విక్రయాలను ఆపకపోతే ఏఐసీసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కాచిగూడలోని ఓ హెూటల్‌లో ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. గచ్చిబౌలిలో సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని 400 ఎకరాల భూమిని అమ్మడానికి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని, ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తామన్నారు. కార్యక్రమంలో ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్, ఓయూ జేఏసీ చైర్మన్ రాజు, బీసీ సంఘాల నేతలు కోల జనార్ధన్, నందగోపాల్, ఉదయ్, చెరుకు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాలతో పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## : పల్లా రాజేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్,మార్చి15 కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలతో పాలన సాగిస్తుందని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు.


ఈ ప్రభుత్వం రైతు రుణమాఫీపై అబద్ధాలు చెబుతోందని రాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. అక్కడ 100 శాతం రుణమాఫీ చేసినం, ఇక్కడ 100 శాతం రుణమాఫీ చేసినం అని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోందని, తన జనగామ నియోజ కవర్గంలో మాత్రం ఎక్కడా 100 శాతం రుణమాఫీ కాలేదని చెప్పారు

## నేడు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 15): కేశంపేట మండలంలోని పోమాలపల్లి గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల కు నేడు ఆదివారం శంకుస్థాపన చేయడానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విచ్చేయుచున్నారు. అని కేశంపేట్ ఎంపీడీవో పత్రిక ప్రకటనలో తెలిపారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి.**



మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 15 రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఆరుట్ల గ్రామానికి చెందిన లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మంచాల మండలంలో 755 మందికి రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని, త్వరలోనే దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి వస్తాయని అన్నారు. గతంలో పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఒక్క పేద కుటుంబానికి రేషన్ కార్డులు ఇవ్వలేదని ఏ ఒక్క కుటుంబానికి ఇండ్లు ఇవ్వలేదని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన అన్ని పథకాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచ్ అనంగళ్ల యాదయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహ్మా, బుట్టి కృష్ణ, కంబాలపల్లి బుగ్గరాములు, మార లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు రావుల భాషయ్య, దాసరమోని రమేష్, నాయకులు గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, అంతటి రాజు గౌడ్, వస్పరి కుమార్, భాస్కర్, పాండాల శ్రీనివాస్, ఎండి అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.


## మర్రిగూడ మండల విద్యాధికారిపై చర్యలు తీసుకోవాలి

**టీఎస్ యుటిఎఫ్**



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతి నిధి మార్చి 15గత బుధవారం రోజు జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల వీటి నగర్ లో ఒక ఉపా ధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్నిక కార్యక్రమ నిర్వహణ సమావేశంలో మర్రిగూడ, చింతపల్లి మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, పాల్గొ న్నారు.ఉపాధ్యాయుల జీతాల డ్రాయింగ్ డిస్బర్స్మెంట్ అధికారులుగా ఉండి వివిధ సంఘాలలో ముఖ్య బాధ్యులుగా ఉండకూడదని విద్యా సంబంధ నియమాల్లో ప్రాథమిక అంశం. ఏ సంఘమైన ఆహ్వానిస్తే ముఖ్య అతిథులుగా పాల్గొని సందేశం ఇవ్వవచ్చు కానీ ఈ అంశాన్ని దుర్వినియోగపరుస్తూ ఈ నియమాలను ఉల్లంఘించి తర్వాత సంఘ ఎన్నికల కార్యక్రమాలలో పాల్గొనకూడదు కానీ మర్రిగూడ మండల విద్యాధికారి ఒక సంఘ ప్రధాన కార్యదర్శి చే ప్రమాణస్వీకారం చేయించడం, ఒక సంఘానికి పూర్తిగా మద్దతు ఇచ్చినట్లు అవుతుంది. పర్యవేక్షణ అధికారులుగా ఉండి అన్ని సంఘాలను గౌరవించకుండా, సమానంగా, చూడకుండా కొన్ని సంఘాలకు ఏకపక్షంగా మద్దతుగా వ్యవహరిస్తున్న తీరుపై మిగతా సంఘాలలో ఉన్న ప్రాథమిక సభ్యులు అయిన ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా ఉండి భయభ్రాంతులకు లోనయ్యే అవకాశం ఉంది. ఇటువంటి చర్యల వలన మిగతా ఉపాధ్యాయ సంఘాలకు తీవ్ర అక్షేపనీయంగా ఉంటుందని తెలిపారు. ఒక మండల విద్యాధికారి అయి ఉండి ఒక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి స్పెషల్ క్లాసులు జరుగుతున్న సందర్భంలో ఒక సంఘ ప్రధాన కార్యదర్శి గా ప్రమాణస్వీకారం చేయించడం తీవ్ర అక్షేపణీయమైన చర్యగా భావిస్తూ సంబంధిత మండల విద్యాధికారిపై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులను కోరుతూ టీఎస్ యుటిఎఫ్ మర్రిగూడ మండల శాఖ ఇంచార్జ్ టీఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి, చింతపల్లి మండల శాఖ ఇన్చార్జి టి ఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా కార్యదర్శి కోట్ల యాదగిరి, టీఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా సాంస్కృతిక కన్వీనర్ గిరి యాదయ్య, టీఎస్ యుటిఎఫ్ చింతపల్లి మండల అధ్యక్షులు సిలివేరు నారాయణ, ప్రధాన కార్యదర్శి ఎం ఆనంద్ బాబు, మర్రిగూడ మండల అధ్యక్షులు ఎన్. శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పి. కృష్ణయ్య, టీఎస్ యుటిఎఫ్ మర్రిగూడ చింతపల్లి మండల శాఖల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు పత్రికా ప్రకటనలో తెలిపారు.

## శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి ని దర్శించుకున్న - మాజీ కౌన్సిలర్



చండూర్ మార్చి 15 (సూర్య టుడే): చండూరు మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవంలో భాగంగా స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న చండూరు మున్సిపాలిటీ తాజా మాజీ 1 వ వార్డు కౌన్సిలర్, సన్ షైన్ అధినేత, నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్, చండూరు రైతు సేవా సహకార సంఘం చైర్మన్ కోడి సుష్మా వెంకన్న దర్శించుకున్న అనంతరం సన్మానం చేసిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ గన్ రెడ్డి రమ్య రామలింగారెడ్డి.

## ఎమ్మెల్యే శంకర్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎసిపి రంగస్వామి

**ఏసిపి రంగస్వామి ఆధ్వర్యంలో సిఐ ఎస్ఐ లు పోలీస్ శాఖ సిబ్బంది శుభాకాంక్షలు**



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి15): షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జన్మదినం సందర్భంగా స్థానిక పోలీస్ ఏసిపి రంగస్వామి సార్ ఆధ్వర్యంలో పోలిస్ సిఐ విజయ్ కుమార్ లు ఎస్సై సుశీల, రామచందర్ లు పోలీస్ సిబ్బంది జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఎసిపి రంగస్వామి ఎమ్మెల్యే శంకర్ కు ప్రత్యేకంగా శాలువా కప్పి పూలబొకే అందజేయగా నియోజకవర్గంలోని ఆయా పోలీస్ స్టేషనులకు సంబంధించిన సీఐలు ఎస్సైలు,సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## బి ఆర్ ఎస్ వి నాయకులపై కేసు నమోదుచేసి చర్యలు తీసుకోవాలి

**ఎన్ ఎస్ యు ఐ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు నందకిశోర్.**



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 15
ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బి ఆర్ ఎస్ వి నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటోలను మార్ఫింగ్ చేసి అభ్యంతరకరమైన రీతిలో నిరసన తెలిపిన వారిపై కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేయవలసిందిగా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఎన్ ఎస్ యు ఐ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు నందకిశోర్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నందకిశోర్ మాట్లాడుతూ విద్యార్థి నాయకులమననే ముసుగులో కొంతమంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టను దెబ్బతీసే విధంగా దురుద్దేశంతో సోషల్ మీడియాలో మార్ఫింగ్ చేసి అభ్యంతరకరమైన రీతిలో ప్రవర్తించడం దారుణమని, ప్రజాస్వామ్యంలో ప్రభుత్వంపై నిరసన తెలపడంలో ఎవరికి అభ్యంతరం ఉండదని కానీ ఆ నిరసన హుందాగా ఉండాలే తప్ప ఇతరుల మనోభావాలను వారి ప్రతిష్టను,హోదాను, గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉండకూడదని మరి ముఖ్యంగా విద్యార్థి నాయకులమని చెప్పుకుంటూ ఇలాంటి చిల్లర చేష్టలతో విద్యార్థి సంఘాల పరువు తీయకూడదని, చదువుకునే విద్యార్థి నాయకులు ప్రభుత్వంపై నిరసన తెలిపే విధానం ప్రజలను చైతన్య పరిచేలా ఉండాలే తప్ప చీదరించుకునేలా ఉండకూడదని ఆయన అన్నారు.

మా ఎన్ ఎస్ యు ఐ నాయకులు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తమరి బిఆర్ఎస్ నాయకులు ఎన్ని అరాచకాలు చేసినా ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపామే తప్ప మీలా దిగజారుడు నిరసనలు చేయలేదని ఇకనైనా బిఆర్ఎస్, బి ఆర్ ఎస్ వి నాయకులు పద్ధతి మార్చుకోవాలని లేనిపక్షంలో వారికి ఎన్ ఎస్ యు ఐ నాయకులు తగిన బుద్ధి చెప్తారని మాసహనాన్ని చేతకానితనంగా తీసుకోవద్దని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షులు అయ్యాన్ పటేల్ మరియు రంగారెడ్డి జిల్లా నాయకులు సచిన్, వెంకట్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ -1 లో సత్తాచాటినఎల్లబోయిన రుచిత తల్లి తండ్రులు అభినాదాలు తెలిపారు

**శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థిని**



తల్లిదండ్రులతో ఎల్లెబోయిన రుచిత

కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ 15 మార్చ్ పోటీ పరీక్ష ఏదైనా కొండ మల్లెపల్లి శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులే ముందంజ ఇటీవల విడుదలైన గ్రూప్ -1 ఫలితాలలో కొండమల్లేపల్లి పట్టణ కేంద్రానికి చెందిన ఎల్లబోయిన రుచిత %ణ/ా% రవి మొదటి ప్రయత్నంలోనే 502.5 మార్కులు సాధించింది. మొదటి ప్రయత్నంలోనే ఇంతటి విజయం సాధించినందుకు గాను అటు తల్లిదండ్రులకు ఇటు తను చదివిన శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కి మంచి పేరు తెచ్చిన రుచితకు శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం కరెస్పాండెంట్ శ్రీ కట్ట వెంకటరెడ్డి గారు, ప్రిన్సిపల్ దామోదర్ రెడ్డి గారు మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## షాద్ నగర్ ఎమ్మెల్యేకు రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు జన్మదిన శుభాకాంక్షలు

**ఎమ్మెల్యే శంకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మంత్రులు..**



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 15):
షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జన్మదిన సందర్భంగా షాద్ నగర్ లో అభిమానులు అధికారులు భారీ ఎత్తున పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే హైదరాబాద్ అసెంబ్లీ సమావేశాలకు వెళ్లడం జరిగింది. అక్కడ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే శంకర్ కు జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేస్తూ... ప్రజా సేవలు నిమగ్నమై రాష్ట్ర అభివృద్ధి ప్రజా పాలన లో భాగస్వామ్యం కావడానికి భగవంతుడు నీకు సంపూర్ణ ఆయురారోగ్యాలు సంపూర్ణంగా ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ కే. శంకరయ్య గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి సీతక్క, కొండ సురేఖ , శ్రీహరి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,రాంమోహన్ రెడ్డి, తదితరులు ఎమ్మెల్యే శంకర్ కు శుభాకాంక్షలు తెలిపినారు.

## జగదీశ్ రెడ్డి పై సస్పెన్షన్ ఎత్తివేయాలి వద్త్య రమేష్ నాయక్



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ మార్చి 15 మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంట కండ్ల జగదీశ్ రెడ్డి పై అసెంబ్లీలో విధించిన సస్పెన్షన్ను వెంటనే తొలగించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వద్త్య రమేష్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రతిపక్షాల గొంతు నొక్కడం సబబు కాదన్నారు. గత పది సంవత్సరాలు మంత్రిగా చేసి అనుభవం ఉన్న వ్యక్తికి సభలో మాట్లాడ రాదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాట్లాడడం విజ్ఞతలేని విషయమే అన్నారు. కక్షపూరితంగా కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి పై సస్పెన్షన్ వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జగదీశ్ రెడ్డి అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కడిగిపారేస్తారన్న భయంతో ఏదో సాకు చూపించి అసెంబ్లీ కి రాకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ప్రజానాయకుడని ప్రజల మధ్యనే కాంగ్రెస్తో తేల్చుకుంటాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఏ హామీ కూడా నెరవేరలేదని విమర్శించాడు. పంటలకు నీరు అందక రైతులు గోడు గోడున విలపిస్తుంటే మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి రైతుల పొలాలకు వెళ్లి వారి ఇంటికి వెళ్లి ఓదారుస్తున్న గొప్ప దయాహృదయుడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం అతి త్వరలో మూల్యం చెల్లించుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వం పై అతి త్వరలో తిరగబడతారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
ఆదివారం 16 మార్చి 2025

# కాన్షిరామ్ 91వ జయంతి వేడుకలు

## బీఎస్పీ నేత రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 15):బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరామ్ గారి 91వ జయంతి కార్యక్రమంరంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ బీఎస్పీ నేత దొడ్డి శ్రీనివాస్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...ఎస్సీ ఎస్టీ బీసీ లను కుట్రపూరి తంగా అణచివేస్తున్న అదే పార్టీలను త్రిప్పుకొట్టు టకు బహుజనులు అంత ఏకం కావాలన్నారు, ఎస్సీ ఎస్టీ బీసీలకు కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీలు అద్దె కొంపలని, ఆ పార్టీలలో బందిఖానా లో ఉండే కీలుబొమ్మ పదవులు తప్ప అధికారం రాదన్నారు, తరతరాలుగా సామాజికం గా ఆర్థికం గా రాజకీ యంగా బహుజ నులను అణచివేస్తూ కుట్రపూరి తంగా మోసం చేస్తున్నా రని, ఈ కుట్రలను తిప్పికొట్టుటకు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ, అగ్రకుల పేదలు, ప్రజాస్వామ్యవాదులు ఏకం కావాలన్నారు, మన్యవర్ కాన్షిరాం ఈ దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రాజకీయ అధికార దండాన్ని రుచి చూపించి, మన ఓట్లు వేసుకోవడం ద్వారా అది సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు, గాడిదలకు గడ్డి వేసి ఆవులకు పాలు పితికితే పాలు రావని, అగ్రకుల మనువాద కాంగ్రెస్, బిజెపి , బిఆర్ఎస్ పార్టీలకు ఓట్లు వేసి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు అధికారంలోకి రాజాలరన్నారు, బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్సిరాం ఉద్యమంలో కార్యకర్తలు అమ్ముడుపోకుండా, అలసిపోకుండా, ఆగిపోకుం డా, ఉద్యమించాలన్న కాన్సిరాం గారి నినాదాన్ని గుర్తు చేశారు.రంగారెడ్డి జిల్లా అధ్యక్షు లు పల్లాటి రాములు మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ బహుజను లందరూ చేయి చేయి కలిపి ఐక్యమత్య ంతో టైం, టాలెంట్, ట్రెజరీని ఉద్యమానికి అందించి, ప్రజల కష్టాలు తీర్చడానికి కంకణ బదులు కావాలన్నారు ,గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు, షాద్నగర్ అసెంబ్లీ అధ్యక్షులు సొంటె శ్రీనివాస్ మరియు ఇబ్రహీంప ట్నం అసెంబ్లీ అధ్యక్షులు వంగల కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... సమస్త సమస్యలకు పరిష్కారం రాజ్యాధికారం ఓట్లు మనం వేసుకోవడం ద్వారానే రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు, ఆధిపత్యకు ల అధికారంలో ఉన్నన్ని రోజులు బహుజన కులాల పైన మానసిక, భౌతిక దాడులు జరుగు తూనే ఉంటాయని, బహుజన కులాల్లోని విద్యావం తులు పూలే అంబేద్కర్ సిద్ధాంతాలను గౌరవించ డం తోపాటు పాటించగలిగితే మార్పు సాధ్యమై అధికారం వస్తుందన్నారు,

కార్యక్రమంలో షాద్ నగర్ అసెంబ్లీ ఇన్చార్జ్ , ఇబ్రహీంపట్నం నియోజ కవర్గం అధ్యక్షులు, ఉపాధ్యక్షుడు, షాద్ నగర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి , కోశాధికారి మోజస్, సోషల్ మీడియా ఇన్చార్జ్ కొండేటి మహేందర్, ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు శివగల ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు కోస్గి రాజు, జిల్లేడు చౌదరి గూడెం మండల అధ్యక్షుడు ఆర్ చెన్నయ్య, షాద్ నగర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నీరటి రాజు, బీఎస్పీ పార్టీ నుండి గెలిచిన వెలిజర్ల గ్రామ తొమ్మిదో వార్డు మెంబర్ మర్రి శివకుమార్ తుప్పరి శివకుమార్, మర్రి జైపాల్, యువ నాయకులు కొండేటి శరత్ కుమార్, మొగిలిగిద్ద జయప్రకాష్ ,పెద్దింటి మహేష్ గోపని నరేష్ , తుమ్మలపల్లి గ్రామ యువకులు ప్రశాంత్ నియోజకవర్గం మరియు షాద్ నగర్ నియోజకవర్గం పదాధికా రులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు పసందుగా

## ముఖ్యఅతిథిగా మంచాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్



మర్రిగూడ సూర్య టుడే న్యూస్ మార్చి 15 మునుగోడు నియోజకవర్గం మరిగూడ మండలం ఖుదాబాక్షుపల్లి గ్రామంలో రంజాన్ పండుగ ఉపవాస మాసం సందర్భంగా రిపోర్టర్ మహమ్మద్ వహీద్ శుక్రవారం రాత్రి తన నివాసంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులోముఖ్యఅతిథిగా పాల్గొన్నఇబ్రహీంపట్నంనియోజకవర్గంకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్. ముందుగా రంజాన్ మాసం ఉపవసం చేస్తున్న మహమ్మద్ వహీద్ కు ఖర్జూర తినిపించిన మాధగోని జంగయ్య గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో ఒక నెల రోజులు ఎంతోభక్తి శ్రద్ధలతో పవిత్రంగా ఉంటూ కులమతాలకు అతీతంగా ప్రతిఏడాది హిందూ ముస్లిం బాయిబాయి అంటూ ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయటం చాలాసంతోషకరమన్నారు. ప్రతి ఏడాది ఖుదాబాక్షు పల్లి గ్రామం నుండి మహమ్మద్ వహీద్, రంజాన్ పండుగ బక్రీద్ పండు గలకునన్ను ఆహ్వానించడం సంతోషంగాఉందన్నారు.ఈ కార్యక్రమంలో మంచాల మండలం యువజన కాంగ్రెస్ నాయకుడు ఎన్నుదుల మహేష్, మైనార్టీనాయకుడు మహమ్మద్అక్రం,బట్టువెంకటయ్య, ఎస్ కె.జాపర్,జావేద్, శరత్, కరీం,కోట్లమధుకర్,కరింగ్.నరసింహ్మా, ఖుధభాక్షుపల్లి గ్రామముస్లింసోదరులు, గ్రామ పెద్దలు తదితరులుపాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత



హయత్ నగర్-సూర్య టుడే: ప్రజలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు హయత్ నగర్ ఇన్ స్పెక్టర్ నాగ రాజు గౌడ్ తెలిపారు. ఇన్ స్పెక్టర్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉ న్నాయి. హయత్ నగర్ బంజర కాలనీకి చెందిన మేఘవత్ శ్రీను, కనావత్ రాము అనే ఇద్దరు వ్యక్తులు దాదాపు 07 క్వింటాళ్ల బియ్యాన్నిఇంజాపూర్ తొర్రూర్ మార్గ మధ్యలో ఆటో లో తరలి స్తుండగా వాటిని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఇన్ స్పెక్టర్ తెలిపారు.


# ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ ను అభినందించిన - ప్రముఖులు

చండూర్ మార్చి 15 (సూర్య టుడే): జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీలలో ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డు పొందిన ఆంధ్ర జ్యోతి ఫోటోగ్రాఫర్ ముచ్చర్ల విజయ్ నీ అభినందిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్.




# కాన్సిరాం ఆశయ సాధనకు బహుజనులు కృషి చేయాలి

## డిఎస్పి మండల అధ్యక్షుడు మైపాల్




షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి15) కేశంపేట:- బహుజన ఆశాజ్యోతి కాన్సిరాం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డిఎస్పి మండల అధ్యక్షు డు మైపాల్ అన్నారు. కేశంపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాన్యశ్రీ కాన్సిరాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాని డి.ఎస్.పి మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ... కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు బహుజన సమాజాన్ని ఏకం చేయడం కోసం కాన్సిరాం సైకిల్ యాత్ర చేపట్టారు. బహుజన రాజ్యాన్ని సాధించి, దేశంలోనే పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి నాలుగుసార్లు బెంజి మాయావతి ని ముఖ్యమంత్రి చేసిన ఘనత కాన్సిరాం పోరాటాలే స్ఫూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పెయింటింగ్ ఇన్చార్జి మల్లేష్, శివ, తుమ్మ గళ్ళ రవి, ఆనంద్, విష్ణు, కృష్ణ, శ్రీకాంత్, పురుషోత్తం, నరేష్, శ్రీకాంత్, కృష్ణ ,భాస్కర్, ప్రవీణ్, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# సంజీవపురం వేంకటేశ్వరస్వామి గుడి చైర్మన్‌గా రాఘవేందర్ గౌడ్ కు ఘన సన్మానం



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 15) : కొందుర్గు మండలం ఎంకిరాల గ్రామంలో సంజీవపురం వేంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్‌గా శ్రీ రాఘవేందర్ గౌడ్ అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ ఆయనను ప్రత్యేకంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు భక్తులు, బీసీ సంఘాల ప్రతినిధులు హాజరై, కొత్త చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ, “భక్తుల సేవ, ఆలయ అభివృద్ధి మా ప్రధాన లక్ష్యాలు. నేను ఈ బాధ్యతను ఎంతో గౌరవంగా స్వీకరిస్తున్నాను. భక్తుల సౌకర్యాలు మెరుగుపరిచే విధంగా పనిచేస్తాను” అని పేర్కొన్నారు.బీసి సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ... హరాఘవేందర్ గౌడ్ నాయకత్వంలో ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందని నమ్మకం ఉంది. ఆయనకు మద్దతుగా మనమందరం కృషి చేయాలి అని తెలిపారు.

# సేవ చేసేందుకు పదవితో పనేముంది



చింతపల్లి, సూర్య న్యూస్ ప్రతినిధి మార్చి 15 చింతపల్లి మండలం తీదేడు(వెంకట ంపేట) గేటు నుండి గ్రామం వరకు ఉన్న బిటిరోడ్డు అక్కడ క్కడ ధ్వంసమై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి.వాహన దారుల ప్రయాణం చాలా ఇబ్బందిగా మారిన విషయం గమనించిన తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి సొంత నిధులతో రోడ్డు పైన పడిన గుంతలను వెంకటంపేట గ్రామం నుండి గేటు వరకు 3 కిలోమీటర్లు వరకు మట్టిపోయించి లెవల్ చేయించారు. గ్రామంలో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజల సౌకర్యమే ముఖ్యమని భావించి పదవిలో లేకున్నా సొంత డబ్బులు వెచ్చించి రోడ్డు బాగు చేయించినం దుకు గాను గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి సేవలు మరువలేనివని అన్నారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో గ్రామాలలో అభివృద్ధి నత్తనడక నడుస్తోందన్నారు.గ్రామాల్లో ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు ఇలా ఎన్నో రకాల అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. నిస్వార్థంతో సేవలందించిన సర్పంచి చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారని తెలిపారు.

# తరచూ రాహుల్ వియత్నాం పర్యటన

## ఆ దేశంపై ఎందుకంత ప్రేమో- విమర్శలు గుప్పించిన బిజెపి

న్యూఢిల్లీ,మార్చి15 కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలను లక్ష్యంగా చేసుకుని భాజపా మరోసారి విమర్శలు గుప్పించింది. కొంతకాలంగా ఆయన తరచూ వియత్నాం వెళ్తున్నారని.. ఒక్కసారిగా ఆ దేశం పట్ల అంత అనురాగం ఎందుకు కలిగిందని ప్రశ్నించింది. సొంత నియోజకవర్గంలో కన్నా వియత్నాంలోనే ఆయన ఎక్కువ సమయం గడుపుతున్నారని భాజపా నేత, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ మీడియా సమావేశంలో విమర్శించారు. ‘రాహుల్ గాంధీ ఎక్కడ ఉన్నారు? వియత్నాం వెళ్లారని విన్నాను. తన సొంత నియోజకవర్గం రాయ్‌బరేలీలోనూ ఆయన ఇన్ని రోజులు ఉండటం లేదు. తరచూ ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఆసక్తికరంగా ఉంది. నూతన ఏడాది సమయంలోనూ వియత్నాంలో ఉన్నారు. దాదాపు 22 రోజులు అక్కడ గడిపారు. ఆ దేశం పట్ల హఠాత్తుగా అంత ప్రేమ ఎందుకు పుట్టుకొచ్చిందో చెప్పాలి‘ అని రవిశంకర్ ప్రసాద్ వ్యాఖ్యానించారు.

ప్రతిపక్ష నేతగా ఆయన భారత్‌లో అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలను భాజపా చాలా కాలంగా రాజకీయ అస్త్రాలుగా మలుచుకుంటోంది. గతేడాది డిసెంబరులోనూ ఆయన వియత్నాం పర్యటనపై విరుచుకుపడింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణంపై దేశమంతా సంతాపం వ్యక్తం చేస్తున్న వేళ.. కొత్త సంవత్సరం కోసం వియత్నాం వెళ్లారని ఆరోపించింది. కాంగ్రెస్ మాత్రం వీటిని కొట్టిపారేసింది. ఆయన ప్రైవేటు పర్యటనలను భాజపా రాజకీయం చేస్తోందని, ఒక వ్యక్తిగా ఆయనకు విదేశాలకు వెళ్లే హక్కు ఉందని స్పష్టం చేసింది.

# బైరెడ్డి సిద్దార్థరెడ్డికి ఎంపీ బైరెడ్డి శబరి సవాల్

అమరావతి,మార్చి15 వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిపై నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ఘాటు వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... ‘ఏం అభివృద్ధి చేశారో చర్చించడానికి నేను సిద్ధం. సిద్దార్థ రెడ్డి సిద్దమా’ అంటూ ఎంపీ సవాల్ విసిరారు. ‘బైరెడ్డి అంటే నేను... సిద్దార్థ రెడ్డి కాదు. కేసులు, అరెస్టుల గురించి సిద్దార్ధ రెడ్డి మాట్లాడుతున్నారు.. అసలు అక్క అని చూడకుండా నాపై కేసులు పెట్టించారు.. మా కార్యకర్తలపై దాడులు చేయించారు. ఏనాడూ బయటకు రాని మా అమ్మపై వ్యక్తిగత విమర్శలు చేశారు. నేను మర్చిపోను. జగన్ తల్లిని, చెల్లిని ఎలా చేశారో.. ఇక్కడా అదే చేస్తున్నారు. చాలా రోజులుగా సోషల్ మీడియాలో వ్యూస్ రాలేదని సిద్ధార్థ రెడ్డి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు’ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 9 నెలలుగా సిద్ధార్థ రెడ్డి ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. కార్యకర్తల గురించి మాట్లాడే హక్కు సిద్ధార్థ రెడ్డికి లేదన్నారు. ఫుల్ బాటిల్ వేయడం బాగా అలవాటైనట్టుంది అని ఎద్దేవా చేశారు. జగన్ మళ్ళీ రావాలని అనుకుంటున్నారని.. అయితే కల్తీ మద్యం, డ్రగ్స్, గంజాయి మళ్లీ రావాలని జగన్ రావాలనుకుంటున్నారా అని నిలదీశారు. వైసీపీ నేతల అవినీతిని తమ ప్రభుత్వం ఖచ్చితంగా బయట పెడుతుందని స్పష్టం చేశారు. సిద్ధార్థ రెడ్డి స్క్రిప్ట్ బాగా చదువుతారని.. సినిమాల్లో ట్రై చేసుకుంటే బెటర్ అంటూ ఉచిత సలహా ఇచ్చారు. ఆడుదాం ఆంధ్రాలో అవినీతి బయటికి వస్తుందని... శిక్ష తప్పదని అన్నారు. స్కూలు పిల్లలకు కూడా డ్రగ్స్ అందుబాటులోకి తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సాయి సూర్య తెలుగు దిన పత్రిక
ఆదివారం 16 మార్చి 2025

# మహిళ ప్రాణాలు తీసిన MRI స్కాన్..

## వీరు జాగ్రత్తగా ఉండాలి..



కొద్దిరోజుల క్రితం ఎమ్ఆర్ఐ స్కానింగ్ కారణంగా ఓ మహిళ చనిపోయింది. స్కానర్ లోపల ఉండగానే ప్రాణాలు కోల్పోయింది. ఈ నేపథ్యంలోనే.. స్కానింగ్ ఎంత వరకు సేఫ్.. స్కానింగ్ చేయించుకునే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటి?.. ఎవరు ఎమ్ఆర్ఐ చేయించుకోవటం సురక్షితం కాదు.ఏదైనా సమస్య తీవ్రంగా.. ఎక్కువ కాలం నుంచి వేధిస్తుంటే.. ఎమ్ఆర్ఐ స్కాన్ తీయించుకోమని డాక్టర్లు సలహా ఇస్తుంటారు. శరీరంలో బయటకు కనిపించని సమస్యలు ఏవైనా ఉంటే అందులో బయటపడతాయి. డాక్టర్లు ఆ సమస్య తీవ్రతకు తగ్గట్టు చికిత్స అందిస్తారు. మనుషుల ప్రాణాలు కాపాడే ఎమ్ఆర్ఐ స్కాన్ల కారణంగా ప్రాణాలు కూడా పోతున్నాయి. కొన్ని సార్లు మిషన్ తప్పుల వల్ల.. మరికొన్ని సార్లు ఎమ్ఆర్ఐ స్కాన్ చేసే సిబ్బంది తప్పుల వల్ల అమాయక రోగులు ప్రాణాలు కోల్పోతున్నారు. గత ఫిబ్రవరి నెలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరుకు చెందిన ఓ మహిళ ఎమ్ఆర్ఐ స్కాన్ కారణంగా ప్రాణాలు కోల్పోయింది. స్కానింగ్ చేస్తుండగా..లోపలే ప్రాణాలు విడిచింది. ఏలూరు రూరల్ మండలం ప్రతికోళ్లంకకు చెందిన రామతులసమ్మ అనే మహిళకు గతంలో గుండెపోటు రావటంతో ఆపరేషన్ చేసిన డాక్టర్లు పేస్ మేకర్ అమర్చారు. అప్పటి నుంచి డయాలసిస్ చేయించుకుంటోంది. ఈ నేపథ్యంలోనే డాక్టర్ సూచన మేరకు స్కానింగ్ కోసం వెళ్లింది. అక్కడి సిబ్బంది మెటల్ డిటెక్టర్ సాయంతో ఆమెను పరీక్షించకుండా స్కానింగ్ మిషన్‌లోకి పంపారు. రామతులసమ్మ లోపలే చనిపోయింది.

### ఎమ్ఆర్ఐ స్కానింగ్ వల్ల ఎవరికి ప్రమాదం?..

సాధారణంగా ఎమ్ఆర్ఐ స్కానింగ్ అనేది చాలా సేఫ్. సాధారణ జనాలకు దాని వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదు. కానీ, ఏదైనా సమస్య కారణంగా శరీరంలో మెటల్‌ను అర్చినట్లు అయితే అలాంటి వారు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే.. ఎమ్ఐఆర్ఐ స్కాన్ బలమైన అయస్కాంత శక్తితో పని చేస్తుంది. దాని వల్ల శరీరానికి ఎలాంటి ప్రమాదం ఉండదు. కానీ, శరీరంలో అమర్చిన పరికరాలు పని చేయటం మానేసే అవకాశం ఉంది. అయస్కాంత, రేడియో తరంగాల సిగ్నల్స్ కారణంగా వేడి ఉత్పత్తి అవుతుంది. లోపల ఉన్న పరికరాలను కదల్చే అవకాశం కూడా ఉంది. ఇలా జరిగినపుడు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. అంతేకాదు.. కొన్ని సార్లు అలర్జీకి గురయ్యే అవకాశం కూడా ఉంది. ఒకవేళ అలర్జీ వచ్చినట్లయితే డాక్టర్ సలహా మేరకు మెడిసిన్స్ తీసుకుంటే సరిపోతుంది.

### వీరికి ఎమ్ఆర్ఐ స్కాన్ సురక్షితం కాదు..

గుండెకు సంబంధించి.. కార్డియాక్ డివైజెస్ అయిన పేస్ మేకర్, ఇంప్లాంటబుల్ కార్డియోవర్టర్ డెఫిబ్రిలేటర్, కొన్ని రకాల న్యూరో స్టిములేటర్స్ సురక్షితం కాదు. ఇక, మెదడుకు సంబంధించి ..బ్రెయిన్ అనేయురిజమ్ క్లిప్స్, మెటల్ కాయిల్స్ లేదా రక్త నాళాల్లో అమర్చిన స్టంట్స్, మెటల్ క్లిప్స్, సర్జికల్ ప్రొసిజర్ కోసం వాడిన సుతరస్లు ఎమ్ఆర్ఐకి సురక్షితం కాదు. కొన్ని రకాల చెవి, పళ్ల ఇంప్లాంట్లు చేయించుకున్న వారికి ఎమ్ఆర్ఐ కారణంగా సమస్యలు వస్తాయి. మరీ ముఖ్యంగా ఐరన్, కోబాల్ట్, నికేల్‌తో తయారు చేసిన వస్తువులు ఎమ్ఐఆర్ఐకి సురక్షితం కాదు.

# దేహాన్ని లోబర్చుకోవడానికి ఇలా చేయండి!



యోగాసనాలు అనగానే "అందుకు నా ఒళ్లు సహకరించదు" అంటూ ఉంటారు చాలా మంది. కానీ యోగా సాధన చేయడం మొదలుపెడితే శరీరం నమ్యతదేహాన్ని లోబర్చుకోవడానికి ఇలా చేయండి!యోగాసనాలు అనగానే "అందుకు నా ఒళ్లు సహకరించదు" అంటూ ఉంటారు చాలా మంది. కానీ యోగా సాధన చేయడం మొదలుపెడితే శరీరం నమ్యత (ఫ్లెక్సిబిలిటీ)ను పొంది, సహకరించడం మొదలు పెడుతుంది. అందుకోసం మొదట ఈ ఆసనాలను సాధన చేయడం మొదలుపెట్టాలి.

### గోముఖాసనం

ఛాతీ, భుజాలు, బాహుమూలాలు, పక్కటెముకలు బలపడతాయి. ఆయా ప్రదేశాల్లోని ఒత్తిడిలు తొలగి, కండరాలు వదులవుతాయి. ఈ ఆసనం క్రమం తప్పకుండా చేస్తే భుజాలు పట్టేయడం, ఛాతీ దగ్గరి కండరాలు పట్టేయడం లాంటి సమస్యలు తొలగుతాయి. ఈ ఆసనం ఎలా వేయాలంటే.... దండాసనంలో కూర్చుని కాళ్లను కుడి కాలిని ఎడమ కాలి మీదుగా తిప్పి, బొమ్మలో చూపించినట్టుగా ఉంచాలి.

ఎడమ చేతిని వీపు వైపు మడిచి, కుడి చేతిని తల మీదుగా పైకి లేపి వంచి, ఎడమ అర చేతిని పట్టుకోవాలి.

ఈ భంగిమలో రెండు అరచేతులు సాధ్యమైనంత దగ్గరకు రావాలి. వేళ్లు కలవాలి.

ఈ భంగిమలో నిమిషంపాటు ఉండాలి.

తర్వాత చేతులు వదలి, కాళ్ల మడత తీసి వదులు చేయాలి.

ఇదే ఆసనాన్ని చేతులు, కాళ్లు మార్చి చేయాలి. అంటే, మొదటి భంగిమలో పైన ఉన్న కాలు కిందకి, పైన ఉన్న చేయి కిందకు రావాలి.

### బద్ధకోణాసనం

ఈ ఆసనంతో తొడలు, కటి ప్రదేశం, మోకాళ్లు సాగుతాయి. ఆ ప్రదేశాల్లో ఉన్న ఇబ్బందులు తొలగి సంబంధిత అవయవాలను తేలికగా, ఎటువంటి ఆటంకం లేకుండా కదిలించగులగుతారు. ఈ ఆసనం

ఎలా వేయాలంటే....

కాళ్లను ఎదురుగా ఉంచి కూర్చోవాలి.

కాళ్లను శరీరానికి దగ్గరగా మడిచి, రెండు పాదాలను సాధ్యమైనంతగా దగ్గరకు చేర్చాలి.

రెండు చేతులతో రెండు పాదాల బొటనవేళ్లను పట్టుకోవాలి.

వెన్ను నిటారుగా ఉంచాలి.

మోకాళ్లను నేలకు తాకించే ప్రయత్నం చేయకూడదు.

తొడలు, పిరుదులు నేలకు సమాంతరంగా ఉండేలా చూసుకోవాలి.

# యోగాసనాలతో పూర్తి ఫలం దక్కాలంటే..!



యోగాసనాలతో అవయవ పటుత్వం పెరుగుతుందనే విషయం అందరికీ తెలిసిందే! అయితే యోగాసనాల పూర్తి ఫలం దక్కించుకోవాలంటే యోగాభ్యాస ప్రయోజనాల పట్ల అవగాహన ఏర్పరుచుకోవడం కూడా అవసరమే!
%శీర్షిక%: యోగాసనాలతో పూర్తి ఫలం దక్కాలంటే..!

యోగాసనాలతో అవయవ పటుత్వం పెరుగుతుందనే విషయం అందరికీ తెలిసిందే! అయితే యోగాసనాల పూర్తి ఫలం దక్కించుకోవాలంటే యోగాభ్యాస ప్రయోజనాల పట్ల అవగాహన ఏర్పరుచుకోవడం కూడా అవసరమే!

### ప్రసరిత పాదోత్తనాసనం

రెండు కాళ్లూ, రెండు చేతులూ నేల మీద ఆనించి ఉంచే ఈ ఆసనంతో పలు ప్రయోజనాలు కలుగుతాయి. అవేంటంటే....

వెన్ను సాగదీయబడుతుంది.

తొడలు, పిక్కలు, పిరుదుల్లోని కండరాలు బలపడతాయి.

మనసు నెమ్మదించి, ఒత్తిడి, ఆందోళన, గందరగోళం, తలనొప్పులు, భుజాల్లో నొప్పులు తగ్గుతాయి.

ఈ ఆసనంతో నాడీ వ్యవస్థ స్వాంతన పొందుతుంది.

మరింత క్లిష్టమైన యోగాసనాలను సాధన చేసేందుకు వీలుగా ఈ ఆసనం శరీరాన్ని సిద్ధం చేస్తుంది.

అధోముఖ కపోతాసనం

ఒక కాలును మడిచి, మరో కాలును వెనకగా చాపి కూర్చుని, శరీరాన్ని ముందుకు నేల మీద ఆనించి ఉంచే ఈ ఆసనం వల్ల **కలిగే ప్రయోజనాలు ఇవే!**

వెనకకు వంగే ఆసనాలు వేయడానికి శరీరాన్ని సిద్ధం చేస్తుంది.

తుంటి, తొడ ఎముకలు కలిసే కీలును బలపరుస్తుంది.

నడిచేటప్పుడు, పద్మాసనం వేసే సమయంలో, పరిగెత్తే సమయంలో, నిలబడినప్పుడు శరీరం మరింత తేలికగా కదిలేలా ఈ ఆసనం తోడ్పడుతుంది.

### విపరీతకారణి

నేల మీద వెల్లకిలా పడుకుని, గోడ మీద కాళ్లు నిటారుగా చాపి ఉంచే ఈ ఆసనంతో ఒరిగే ప్రయోజనాలు ఇవి...

ఈ ఆసనం వేసే సమయంలో నడుము అడుగున దుప్పటి ఉండలా చుట్టి ఉంచుకుంటే, కాళ్ల వాపులు, అలసిపోయే కీళ్లు, భారంగా మారే తుంటి సమస్యలు తగ్గుతాయి.

విపరీతకారిణి ఆసనం వేయడం వల్ల ఇలాంటి ఇబ్బందులకు కారణమయ్యే లింఫ్, ఇతర స్రావాలు ఆయా శరీర భాగాల నుంచి పొత్తికడుపులోకి చేరతాయి. ఫలితంగా కాళ్లు, పునరుత్పత్తి వ్యవస్థల్లోని ఇబ్బందులు తొలగుతాయి.

# మీరు ఫాస్ట్‌ఫుడ్ తింటున్నారా.. అయితే ఒక్కక్షణం..



ఫాస్ట్‌ఫుడ్ తిండి, మానసిక ఒత్తిళ్ల ప్రభావం విద్యార్థులు, యువతలో మూత్రనాళాల ఇన్‌ఫెక్షన్లకు దారి తీస్తోంది. జిమ్‌కు వెళ్లే వారిలో కొందరికి సీరం క్రియోటినైన్ స్థాయిని పెంచుతుండగా, మరికొందరికి మూత్రంలో ప్రొటీన్లు బయటకు వెళుతున్నాయి. ఈ తరహా సమస్యలతో నాలుగు శాతం మేర బాధితులు వైద్యులను ఆశ్రయిస్తున్నారు. ప్రి వంద మంది అవుట్ పేషెంట్ విభాగంలో ముగ్గురు నలుగురు ఈ సమస్యలతో వస్తున్నారని ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) వైద్యులు పేర్కొంటున్నారు. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే కిడ్నీలపై వాటి ప్రభావం పడుతుందని, క్రమంగా ఆరోగ్యం క్షీణించి ఇది ప్రాణాలకు ముప్పుగా మారుతుందని హెచ్చరిస్తున్నారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
ఆదివారం 16 మార్చి 2025

# సంపాదకీయం

## దక్షిణాది తురుపుముక్క

# పవన్ కళ్యాణ్ !

జనసేనాని,ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ పిఠాపురం వేదికగా పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేసిన ప్రసంగం పరిశీలిస్తే..ఆయనలో పరిణతి చెందిన రాజకీయ నాయకుడిని చూడవచ్చు. దేశం పట్ల, ప్రజల సమస్యల పట్ల నిబద్దత కలిగిన నాయకుడిని చూడవచ్చు. అలాగే దక్షిణాదిలో ఇక నాయకులకు కొరత లేదన్న విషయమూ గమనించవచ్చు. ఎంతో హుందాగా, ఉన్నది ఉన్నట్లుగా.. ముక్కుసూటిగా ఆయన తన అంతరంగాన్ని ఆవిష్కరించారు. పివి నరసింహారావు, జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు, విద్యాసాగర్ రావు లాంటి నేతల తరవాత అంతకన్నా బలమైన నాయకుడు ఆయనలో కనిపించాడు. తెలుగుదేశం నుంచి రామ్మోహన్ నాయుడు మంచి వక్తగా పేరు పొందారు. పార్లమెంటులో కూడా చురుకైనా పాత్ర పోషిస్తున్నారు. ఆయన కూడా దక్షిణాది నుంచి మంచి నేతగా ఎదిగే లక్షణాలను పుణికి పుచ్చు కున్నారు. అయితే పవన్ కళ్యాణ్ ఓ రకంగా దక్షిణాదికి తురుపుముక్కగా చెప్పుకోవచ్చు. పవన్ మాట్లాడినప్పుడల్లా ప్రకాశ్ రాజ్ లాంటి వారు విమర్శలు చేస్తూనే ఉన్నారు. సనాతన ధర్మం గురించి మాట్లాడినా విమర్శించన ఘనుడు ప్రకాశ్ రాజ్. తాజాగా కూడా దక్షిణాన హిందీ గురించి పవన్ కళ్యాణ్ మాట్లాడిన దానికి విపరీత వ్యాఖ్యాలను చేశారు. ఇదంతా పక్కన పెడితే దక్షిణాదిలో గట్టిగా నిలబడే నాయకుడిగా పవన్ కళ్యాణ్ ఉంటారని చెప్పడంలో సందేహం లేదు. దేశం గురించి, సమస్యల గురించి బాగా అవగాహనతో ఉన్న నేత పవన్ కళ్యాణ్ అనడంలో సందేహం లేదు. ఆయన చేసిన ప్రసంగం, సమస్యలు, దేశం పట్ల ఉన్న అవగాహన ఇవన్నీ కూడా పరిణతి చెందిన నేతగా నిలబెట్టాయనడంలో సందేహం లేదు. జనసేన 11 ఏండ్ల ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని,..ఎన్నో కష్నష్టాలను ఓర్చుకుని..వేధింపులను తట్టుకుని...అరాచక పార్టీని అధికారం నుంచి దింపడమే కాదు...11 సీట్లకే పరిమితం చేశామని జనసేనాని తన పోరాట పటిమను, పడ్డ కష్టాలను వివరించారు. నిజానికి ఎపిలో జగన్ రాజ్యంలో విపక్ష నేతలను కట్టి పడేయడం లక్ష్యంగా పాలన సాగించారు. అసెంబ్లీ గేటును కూడా తాకనివ్వమని చెప్పిన వారిని అధికారానికి దూరం చేశామని పవన్ అందుకే అన్నారు. ఆయనలో ఉన్న కసి, పట్టుదలను ఈ సందర్భంగా మనం గమనించవచ్చు. ఎంతపట్టుదల, నమ్మకం, సమస్యల పట్ల అవగాహన, ప్రజల పట్ల విశ్వాసం ఉంటే తప్ప రాజకీయనేతగా నిలబడలేరు. ఎన్టీఆర్ తొలినాళ్లలో రాజకీయాల్లోకి వచ్చిన సందర్భంగా మాట్లాడిన తీరును బేరీజు వేసుకుంటే ఇప్పుడు..పవన్ కళ్యాణ్ తీరు అలాగే ఉంది. ఆయనకు దేశం పట్ల ఉన్న అంకితభావం కనిపిస్తోంది. హిందీభాష పట్ల జరుగుతున్న రగడ, సనాతన ధర్మాన్ని కించపరుస్తున్న తీరును కూడా ఆయన గట్టిగానే ఎదుర్కొన్నారు. పివి నరసింహారావు తరవాత దక్షిణాదిలో పలువురు నేతలు వెలుగులోకి వచ్చారు. ప్రముఖంగా వెంకయ్యనాయుడు, జైపాల్ రెడ్డి ఉన్నారు. వీరి తరవాత ఇప్పుడు నాయకులు లేకుండా పోయారు. భాషపై స్పష్టమైన ఆధిక్యం ఉండాలి. అలాగే తాను చేయగలనన్న ధైర్యం ఉండాలి. ఇవి పవన్‌లో చూస్తున్నాం. ఎన్నికల్లో ఓడినా అడుగు ముందుకే వేశామని, ఎన్నికల్లో విజయం సాధించామని పవన్ కళ్యాణ్ అనడంలో ఓ ధైర్యం కనిపించింది. 'మనం నిలబడ్డాం.. పార్టీని నిలబెట్టాం. నాలుగు దశాబ్దాల టీడీపీని నిలబెట్టాం. 2019లో మనం ఓడిపోయినప్పుడు మీసాలు మెలేశారు.. జబ్బలు చరిచారు. మన ఆడపడుచుల్ని అవమానించారు. ప్రజల్ని ఇబ్బంది పెట్టారు. ఇదేం న్యాయం అని వీర మహిళలు అడిగితే కేసులు పెట్టి జైళ్లలో వేశారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడిని కూడా జైల్లో పెట్టారు. నన్ను అణచివేసేందుకు అనేక కుట్రలు చేశారు. అసెంబ్లీ గేటు కూడా తాకనీయమని ఛాలెంజ్ చేశారు. 21 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో, ఇద్దరు ఎంపీలతో పార్లమెంట్‌లో అడుగు పెట్టాం. దేశమంతా మన వైపు చూసేలా 100 శాతం స్ట్రయిక్ రేట్ సాధించాం అంటూ ఆయన ఉద్వేగపూరితంగా చేసిన ప్రసంగం నిజంగానే ధీరోదాత్త నాయకుడి పాత్రను ఆవిష్కరించారు. భయం లేదు కాబట్టే ఇంత దూరం వచ్చా. గుండె ధైర్యమే కవచం' అని పవన్ చేసిన ప్రసంగ పాఠం ఆయనలో లోలోతుగా ఉన్నా పరిణతి చెందిన నాయకుడిని చూడవచ్చు. 'జనసేన జన్మస్థలం తెలంగాణ.. కర్మస్థానం ఆంధ్రప్రదేశ్. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ దాశరథి కృష్ణమాచార్యుల కవిత్వంతో ఆయన తన ప్రసంగాన్ని ప్రారంభించడమే గాకుండా దేశం కోసం నిలబడ తామని ప్రకటించిన తీరును చూశాక తప్పకుండా పవన్ దక్షిణ్రాది రాజకీయాల్లో తనదైన ముద్ర వేస్తారనడం లో ఎలాంటి సందేహం లేదు. అలాగే ఆయన మాటమీద నిలబడతారని కూడా చెప్పవచ్చు. డిప్యూటి సిఎంగా ఇప్పటికే ఆయన చేపట్టిన పనులు ప్రజల్లో విశ్వాసం నింపాయి. సమస్యలపై పట్టుదలతో ముందుకు సాగుతున్న తీరు కూడా ప్రజల్లో ఆదరణను పెంచాయి. రుద్రవీణ వాయిస్తా.. అగ్నిధారలు కురిపిస్తాం.. అనే మాటలు నిజం చేశాం. బహు భాషలే భారతదేశానికి మంచిదని ప్రకటించారు. తమిళనాడు సహా అన్ని రాష్ట్రాలకు ఒకే సిద్ధాంతం ఉండాలని హిందీవ్యతిరేక తీరును గట్టిగానే తూర్పార బట్టారు. జనసేన వంద శాతం స్ట్రయిక్ రేట్ సాధించిందంటే.. అందుకు ఏడు సిద్ధాంతాలే కారణం. ఎంతో ఆలోచించి ఏడు సిద్ధాంతాలు పెట్టాం. సినిమాల్లోనూ దేశ భక్తి ఉండాలని తపించేవాడిని. సమాజంపై అవగాహన లేకుండానే పార్టీ పెట్టేస్తామా? సమాజంలో మార్పు కోసం వచ్చా.. ఓట్ల కోసం కాదు. భిన్నమైన వ్యక్తుల్లో ఏకత్వం చూడగలగడమే నా ఐడియాలజీ అని భావోద్వేగంతో చేసిన ప్రసంగం ఇప్పుడు రాకీయాల్లో మార్పుకు శ్రీకారం అవుతుందనడంలో సందేహం లేదు. రాజకీయాల్లో సైద్ధాంతిక విధానాన్నే ఎంచుకున్నా. ఎంత పోరాటం చేస్తే ఇక్కడికి వచ్చాం.. అర్థం చేసుకోవాలి. బలమైన దేశం కావాలంటే.. బలమైన ప్రజలు ఉండాలి. దేశం కోసం బలంగా నిలబడే యువత ఉంటేనే దేశం మారుతుంది. భవిష్యత్తును నిర్మించే యువ నాయకత్వం రావాలి. భవిష్యత్తుకు దిశా నిర్దేశర చేయాల్సిన సమయం. సనాతన ధర్మం నా రక్తంలోనే ఉంది..

# మరో వారం రోజుల్లో ఐపిఎల్

## వేసవిలో మజా ఇవ్వనున్న టోర్నీ




ముంబై,మార్చి15: క్రికెట్‌లో మరో మజా గేమ్ ప్రారంభం కాబోతుంది. ఇప్పటికే ఛాంపియన్స్ ట్రోఫీని టీమిండియా కైవసం చేసుకోవడంతో క్రికెట్ అభిమానుల్లో మళ్లీ ఉత్సాహం నెలకొంది. ఈ క్రమంలో ఐపిఎల్‌కు తెరలేవనుంది. అభిమానులు ఎంతో ఆతృతతో ఎదురు చూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఐపిఎల్ సీజన్ 2025కి మార్చి 22న ప్రారంభం కానుంది. మే 25న కోల్‌కతాలో జరిగే ఫైనల్ తో మెగా టోర్నీకి తెరపడుతుంది. ఈసారి కూడా పది జట్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌రాయల్ ఛాలెంజర్స్ జట్ల మధ్య మార్చి 23న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగే మ్యాచ్‌తో టోర్నమెంట్ ప్రారంభమవుతోంది. ఈ సారి అన్ని జట్లు ట్రోఫీపై కన్నేశాయి. కిందటిసారి రన్నరప్‌గా నిలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈసారి ఎలాగైనా ఛాంపియన్‌గా నిలవాలనే పట్టుదలతో ఉంది. కోల్‌కతా కూడా టైటిల్ నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో పోరుకు సిద్ధమైంది. ప్రస్తుత ఛాంపియన్ కోల్‌కతా కూడా టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. రహానె సారథిగా రావడంతో జట్టు ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే ఆటగాళ్లకు జట్టులో కొదవలేదు. ఇలా బరిలో ఉన్న పది జట్లలో కూడా ప్రతిభావంతులైన క్రికెటర్లు ఉండడంతో మెగా టోర్నమెంట్ ఆసక్తికరంగా సాగడం ఖాయం. ఇక ఆరంభం నుంచి టోర్నమెంట్‌లో ఆడుతున్నా ఒక్కసారి కూడా ట్రోఫీని సాధించడంలో విఫలమవుతూ వస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ ఈసారి ఆ లోటును తీర్చుకోవాలని భావిస్తున్నాయి. మూడు జట్లు కూడా కొత్త కెప్టెన్ల సారథ్యంలో బరిలోకి దిగుతున్నాయి. ఢిల్లీ అక్షర్ పటేల్‌ను కెప్టెన్‌గా నియమించుకుంది. పంజాబ్ కింగ్స్ శ్రేయస్ అయ్యర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగించింది. ఇక బెంగళూరు సారథిగా రజత్ పటిదార్ ఎంపిక య్యారు.

కొత్త కెప్టెన్ల సారథ్యంలో ట్రోఫీని గెలుచుకోవాలని ఈ మూడు జట్లు తహతహలాడు తున్నాయి. ఇక ప్రస్తుత ఛాంపియన్ కోల్‌కతా కూడా కొత్త సారథిని ఎంపిక చేసింది. ఈసారి అజింక్య రహానె కోల్‌కతా టీమ్ కెప్టెన్సీ బాధ్యతలను చేపట్టనున్నాడు. కిందటి సీజన్‌లో సారథిగా ఉన్న శ్రేయస్ అయ్యర్‌ను కోల్‌కతా నైట్‌రైడర్స్ రిటేన్ చేసుకునేందుకు ఆసక్తి చూపించలేదు. దీంతో అతను వేలం పాటలో బరిలోకి దిగిన పంజాబ్‌కు ఎంపికయ్యాడు. పంజాబ్ టీమ్ భారీ మొత్తాన్ని వెచ్చించి శ్రేయస్‌ను సొంతం చేసుకుంది. మరోవైపు లక్నో సూపర్ జెయింట్స్ కూడా భారీ ఆశలతో కనిపిస్తోంది. మెగా వేలం పాటలో రిషబ్ పంత్ భారీ మొత్తాన్ని వెచ్చించి సొంతం చేసుకుంది. అనుకున్నట్టే రిషబ్‌కే సారథ్య బాధ్యతలను అప్పగించింది. అతని కెప్టెన్సీలో లక్నో తన అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. గుజరాత్ టైటాన్స్ కూడా భారీ ఆశలతో పోరుకు సిద్ధమైంది. ఈసారి కూడా శుభ్‌మన్ గిల్ జట్టుకు సారథ్యం వహిస్తున్నాడు. రషీద్ ఖాన్, ÷-లగెన్ ఫిలిప్స్, రాహుల్ తెవాటియా, జోస్ బట్లర్ వంటి టి20 స్పెషలిస్ట్‌లు జట్టులో ఉన్నారు. మాజీ ఛాంపియన్‌లు ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్‌లు కూడా మెరుగైన ప్రదర్శన ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి. రెండు జట్లలోనూ ప్రతిభావంతులైన ఆటగాళ్లకు కొదవలేదు.

ఈసారి ట్రోఫీని సాధించాలనే పట్టుదలతో రెండు జట్లు కనిపిస్తున్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ కూడా టైటిల్‌పై కన్నేసింది. కమిన్స్ సారథ్యంలోని హైదరాబాద్ రెండు విభాగాల్లోనూ సమతూకంగా కనిపిస్తోంది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, కమిందు మెండిస్‌లతో హైదరాబాద్ బలంగా ఉంది.

# మరో దుందుడుకు చర్య దిశగా ట్రంప్?

## 41 దేశాలపై ట్రావెల్ బ్యాన్ విధించే యోచన



వాషింగ్టన్,మార్చి15 ఉద్యోగాల కోతలు, దేశాలపై సుంకాలతో దూకుడు పాలన సాగిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో కీలక నిర్ణయానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. పదుల కొద్దీ దేశాలపై ట్రావెల్ బ్యాన్ విధించే అంశాన్ని ట్రంప్ సర్కారు పరిశీలిస్తున్నారని సమాచారం. 41 దేశాల పౌరులు అగ్రరాజ్యంలోకి రాకుండా త్వరలో ప్రయాణ ఆంక్షలు జారీ చేయనున్నట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇందుకు సంబంధించి ఒక ఇంటర్నల్ మెమో బయటికొచ్చింది. అందులో మొత్తం ఈ 41 దేశాలను మూడు గ్రూప్‌లుగా విభజించినట్లు సమాచారం. పది దేశాలతో ఉన్న మొదటి గ్రూప్‌లో అఎ÷-గానిస్థాన్, ఇరాన్, సిరియా, క్యూబా, ఉత్తరకొరియా వంటివి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దేశాల పౌరులకు వీసాల జారీ పూర్తిగా నిలిపివేయ నున్నారని ప్రచారం. ఇక, రెండో గ్రూప్‌లో ఇరిట్రియా, హైతీ, లావోస్, మయన్మార్, దక్షిణ సూడాన్ దేశాలున్నాయి. వీటిపై పాక్షిక ఆంక్షలు అమలుచేయనున్నారని ఆ మెమోలో పేర్కొన్నారు. ఈ దేశాలకు పర్యటక, విద్యార్థి వీసాల వంటివి జారీ చేయకూడదని భావిస్తున్నారు. అయితే వీటికి కొన్ని మినహాయింపులు కల్పించే అవకాశాలున్నాయి. మూడో గ్రూప్‌లో పాకిస్థాన్, భూటాన్ సహా 26 దేశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దేశాలు 60 రోజుల్లోపు తమ 'లోపాలను పరిష్కరించుకోవడానికి' ప్రయత్నాలు చేయకపోతే అక్కడి పౌరులకు వీసా జారీని పాక్షికంగా నిలిపివేయాలని యూఎస్ యంత్రాంగం భావిస్తున్నట్లు ఆ మెమోలో ఉంది. ప్రస్తుతానికి ఈ జాబితాను అమెరికా మీడియా సంస్థలు ప్రచారం చేయగా.. ఇందులో మార్పులు ఉండొచ్చని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఆమోదం తర్వాత దీనిపై అధికారిక ప్రకటన వెలువడనున్నట్లు సమాచారం. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ఇలాంటి నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇరాన్ సహా ఏడు ముస్లిం మెజారిటీ దేశాల ప్రయాణికులపై నిషేధం విధించారు. అప్పట్లో ఈ నిర్ణయాన్ని అమెరికా సుప్రీంకోర్టు కూడా సమర్థించింది. ఇక, 2023లోనూ ట్రంప్ ఈ ప్రణాళికల గురించి ప్రస్తావించారు. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపడితే గాజా స్ట్రిప్, లిబియా, సోమాలియా, సిరియా యెమెన్ వంటి దేశాల నుంచి పౌరుల రాకపై ఆంక్షలు విధిస్తానని తెలిపారు. దేశ భద్రతకు ముప్పు అని భావించేవారిని అమెరికాలోనికి ఎన్నటికీ రానివ్వబోమని అన్నారు.

# కేసీఆర్ అసెంబ్లీకి వస్తే కృష్ణా జలాలపై చర్చ పెడదాం

## కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్



హైదరాబాద్,మార్చి15 మాజీ ముఖ్యమంత్రి, బీఆ ర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినప్పుడే కృష్ణా జలాలపై చర్చ పెడదామని అన్నారు. తాము తప్పు మాట్లాడినట్లు తేలితే క్షమాపణలు చెప్పేందుకు కూడా సిద్ధమని స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా కేసీఆర్‌కు రూ.54.84 లక్షల జీతం ఇచ్చారని.. కానీ ఇప్పటి వరకు కేసీఆర్ రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని తెలిపారు. రోజా ఇంట్లో కేసీఆర్ రొయ్యల పులుసు తిని.. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారని గుర్తుచేశారు. ఒక్కసారి రొయ్యల పులుసు పెడితేనే రాయలసీమను రతనాల సీమ చేస్తా అని అన్నారని.. కానీ గుండెల్లో పెట్టుకుని మహబూబ్‌నగర్ ప్రజలు రాజకీయ భిక్షపెడితే గుండెల మీద తంతారా అని, ఎంపీగా గెలిపించిన పాలమూరు ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలోనే సాగర్‌కు సీఆర్‌పీఎఫ్ బలగాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. అప్పుడు సైలెంట్‌గా ఉన్న బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుబడుతోందంటూ రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా నీటి విషయంలో రాష్ట్రానికి మరణశాసనం రాశారన్నారు. కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచారని గుర్తుచేశారు. కమీషన్ల కోసమే జూరాల నుంచి తీసుకోవాల్సిన నీళ్లను శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా తీసుకుంటామన్నది నిజం కాదా అని నిలదీశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఉమ్మడి రాష్ట్రంలోనే 20 కి.మీ మేర పూర్తి చేశారని తెలిపారు. కేసీఆర్ పాలనలో ప్రాజెక్ట్ పనులే చేపట్టలేదన్నారు. ఎస్-ఎల్‌బీసీ ప్రమాదంపై సానుభూతి చూపించాల్సిన బీఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారంటూ మండిపడ్డారు. 'మీ ఫ్రేచర్ గురించి ఉన్న ఆలోచన స్టేట్ ఫ్యూచర్ మీద లేదా. బీఆర్ఎస్ ఇప్పుడు మార్చురీలో ఉందని అన్నా.. తప్పేముంది. నేను కేసీఆర్‌ను కించపరిచినట్టు కేటీఆర్, హరీష్ రావు విమర్శిస్తున్నారు. కేసీఆర్ వందేళ్లు జీవించి ప్రతిపక్షం లోనే ఉండాలని కోరుకుంటున్నా' అంటూ సీఎం వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగ స్ఫూర్తితోనే వ్యవస్థలు ఏర్పడ్డాయని సీఎం అన్నారు. 2022 బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగం లేకుండానే ప్రారంభించారని గుర్తుచేశారు. గత ప్రభుత్వానికి ప్రజాస్వామ్య విలువలు పాటించలేదని విమర్శించారు. మహిళా గవర్నర్‌ను గత ప్రభుత్వం అవమానిం చిందన్నారు. గవర్నర్ ప్రసంగం గాంధీభవన్‌లో కార్యకర్త ప్రసంగంలా ఉందని కొందరు తమ అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారని మండిపడ్డారు. గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా ఉండదని.. తమ కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజాపాలన అని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు వ్యక్తుల ఆస్తి కాదన్నారు. బలహీనవర్గాలకు చెందిన మహిళా గవర్నర్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం అవహేళన చేసిందంటూ వ్యాఖ్యలు చేశారు సీఎం. అయితే సీఎం మాట్లాడుతున్న సమయంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. కేసీఆర్‌పై సీఎం వ్యాఖ్యలకు నిరసనగా వాకౌట్ చేశారు. కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం ప్రసంగాన్ని వినబోమని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. బీఆర్ఎస్ నేతలు ఇలాగే వ్యవహరిస్తే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సున్నానే మిగులుతుందంటూ ఎద్దేవా చేశారు.

# రెపో రేటు మరో 0.75 శాతం తగ్గింపు!

దేశంలో వడ్డీ రేట్లు మరింత తగ్గనున్నాయి. ప్రస్తుతం 6.25 శాతంగా ఉన్న రెపో రేటును.. ఈ ఏడాది అక్టోబరులోగా భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ).

ఎస్‌బీఐ రీసెర్చ్ అంచనా

ముంబై: దేశంలో వడ్డీ రేట్లు మరింత తగ్గనున్నాయి. ప్రస్తుతం 6.25 శాతంగా ఉన్న రెపో రేటును.. ఈ ఏడాది అక్టోబరులోగా భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ).. ద్రవ్య పరపతి విధాన కమిటీ (ఎంపీసీ) ముప్పావు శాతం (0.75 శాతం) వరకు తగ్గించే అవకాశం ఉందని ఎస్‌బీఐ రీసెర్చ్ వెల్లడించింది. ఏప్రిల్, జూన్, అక్టోబరు నెలల్లో జరిగే ద్వైమాసిక పరపతి, ద్రవ్య విధాన సమీక్షల్లో పావు శాతం (0.25 శాతం) చొప్పున ఎంపీసీ ఈ తగ్గింపు ప్రకటించే అవకాశం ఉందని పేర్కొంది. దిగొస్తున్న రిటైల్ ద్రవ్యోల్బణమే ఇందుకు కారణమని తెలిపింది.ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) మొత్తానికి 4.7 శాతంగా ఉండే రిటైల్ ద్రవ్యోల్బణం వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో 4.2 శాతం మించకపోవచ్చని అంచనా వేసింది. ఫిబ్రవరిలో 3.6 శాతానికి పడిపోయిన రిటైల్ ద్రవ్యోల్బణం ఈ ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికం మొత్తానికి చూసినా 3.9 శాతం మించకపోవచ్చని ఎస్‌బీఐ రీసెర్చ్ తెలిపింది.




# భయపెడుతున్న బంగారం, వెండి ధరలు.

దేశంలో పసిడి ప్రియులకు షాకుల మీద షాకులు వస్తున్నాయి. ఎందుకంటే వీటి ధరలు ఒక్కసారిగా పుంజుకుని, దాదాపు 90 వేల స్థాయికి చేరాయి. అయితే ఈరోజు బంగారం ధరలు ఎలా ఉన్నాయనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.దేశంలో పసిడి ధరలు సామాన్యులకు షాక్ ఇస్తున్నాయి. గత వారంలో 87 వేల స్థాయిలో ఉన్న ఈ రేట్లు, ఇప్పుడు దాదాపు 90 వేల స్థాయికి చేరుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో భయం, రాజకీయ ఉద్రిక్తతలు, ప్రపంచ ఆర్థిక పరిస్థితుల వంటి పలు అంశాలు పసిడి ధరలను ప్రభావితం చేస్తున్నాయి. ప్రధానంగా అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీ రేట్ల పెంపు, డాలర్ ధరలో మార్పులు, ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న వస్తు ధరల కారణంగా పసిడి రేట్లు పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు.

**నేటి ధరలు**

ఈ నేపథ్యంలో మార్చి 15, 2025న గుడ్ రిటర్న్స్ వెబ్?సైట్ ప్రకారం హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ.89,790కి చేరింది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 82,310 స్థాయికి చేరుకుంది. ఇదే సమయంలో ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 89,940కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ. 82,460కు చేరింది. మరోవైపు వెండి ధరలు దేశంలో కిలోకు రూ. 103,100 స్థాయికి చేరుకున్నాయి.

దేశంలో వివిధ నగరాల్లో బంగారం ధలు ఎలా ఉన్నాయంటే (24, 22 క్యారెట్)

న్యూఢిల్లీలో రూ.89,940, రూ.82,460
ముంబైలో రూ.89,790, రూ.82,310
కోల్‌కతాలో రూ.89,790, రూ.82,310
చెన్నైలో రూ.89,790, రూ.82,310
బెంగళూరులో రూ.89,790, రూ.82,310
అహ్మదాబాద్లో రూ.89,840, రూ.82,360
విశాఖపట్నంలో రూ.89,790, రూ.82,310
జైపూర్లో రూ.89,940, రూ.82,460

బంగారం శుద్ధతను ఎలా కొలుస్తారుబంగారాన్ని క్యారెట్లలో కొలవడం అనేది బంగారం శుద్ధతను తెలియజేసే పద్ధతి. 24 క్యారెట్ బంగారం అంటే 100% శుద్ధత కలిగిన బంగారం. అయితే, సాధారణంగా వినియోగించే బంగారం 22 క్యారెట్, 18 క్యారెట్ లేదా 14 క్యారెట్




రూపంలో ఉంటుంది.బంగారం ధరలు మార్కెట్లో ఎప్పటికప్పుడు మారుతుంటాయి. కానీ దీనిలో శుద్ధత ఆధారంగా బంగారం ధరలు ఉంటాయి.

24 క్యారెట్: 100% శుద్ధత కలిగిన బంగారం
22 క్యారెట్: 91.7% శుద్ధత కలిగిన బంగారం

18 క్యారెట్: 75% శుద్ధత కలిగిన బంగారం

14 క్యారెట్: 58.3% శుద్ధత కలిగిన బంగారం

# వచ్చే ఆర్థిక సంవత్సరం ఐటీలో 1.5 లక్షల ఫ్రెషర్ల నియామకాలు!




న్యూఢిల్లీ: ఐటీ రంగంలో మళ్లీ ఉద్యోగావకాశాలు పెరగనున్నాయని, సాఫ్ట్‌వేర్ కంపెనీలు ప్రాంగణ నియామకాల జోరు పెంచే అవకాశాలు కన్పిస్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఫ్రెషర్ల నియామకాలు 1.5 లక్షల స్థాయిని దాటవచ్చని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)తో పోలిస్తే దాదాపు రెట్టింపు కావచ్చన్న అంచనాలున్నాయి. ఈ నెలాఖరుతో ముగియనున్న 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఐటీ కంపెనీల ఫ్రెషర్ల హైరింగ్ 85,000-95,000కు పరిమితం కావచ్చని రిక్రూట్‌మెంట్ సేవల సంస్థ టీమ్‌లీజ్ భావిస్తోంది.సవాళ్ల సంద్రంలో ఐటీ: ప్రస్తుతం దేశీయ ఐటీ రంగం పలు సవాళ్లు ఎదుర్కోంటోంది. ఒకవైపు సాంకేతిక పరివర్తనం.. మరోవైపు ప్రధాన ఆదాయ వనరైన ఉత్తర అమెరికా మార్కెట్లో ఐటీ వ్యయాలు తగ్గడం. ఈ రెండు కారణాల వల్ల కంపెనీలు గత ఏడాదిలో ముందు జాగ్రత్త ధోరణితో వ్యవహరించాయి. వ్యయ నియంత్రణ సాకుతో ఉద్యోగాల్లో కోతలు పెట్టాయి. ప్రాంగణ నియామకాలూ పరిమిత స్థాయిలోనే జరిగాయి. ఐటీ రంగంలో ఇప్పుడిప్పుడే హైరింగ్ మళ్లీ పెరుగుతోందని, కంపెనీలు ముఖ్యంగా ఫ్రెషర్లతో పాటు ప్రత్యేక నిపుణుల నియామకాలపై దృష్టిసారించాయని రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలంటున్నాయి.

## రోహిత్ శర్మకు ప్రమోషన్..!



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ప్రమోషన్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత జట్టును విజేతగా నిలబెట్టడంతో ఇంకొన్నాళ్లు రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజయానంతరం రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతాడని జోరుగా ప్రచారం జరిగింది. కానీ ఈ ఊహాగానాలకు రోహిత్ శర్మ చెక్ పెట్టాడు. తాను వన్డే ఫార్మాట్‌కు వీడ్కోలు పలకడం లేదని, వదంతులు వ్యాప్తి చేయవద్దని కోరాడు. కానీ ఎప్పటి వరకు జట్టులో కొనసాగుతాననే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. 2027 వన్డే ప్రపంచకప్ ఆడి రిటైర్మెంట్ తీసుకోవాలనే యోచనలో రోహిత్ శర్మ ఉన్నట్లు వార్తలు వచ్చాయి.మరోవైపు గతేడాది ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో దారుణంగా విఫలమైన రోహిత్ శర్మ.. ఆఖరి టెస్ట్ తుది జట్టు నుంచి స్వయంగా తప్పుకున్నాడు. దాంతో రోహిత్ టెస్ట్ కెరీర్ ముగిసిందని, ఇంగ్లండ్ పర్యటనకు అతను దూరంగా ఉంటాడని కూడా ప్రచారం జరిగింది. జస్‌ప్రీత్ బుమ్రానే టీమిండియా టెస్ట్ టీమ్ నడిపిస్తాడని అంతా భావించారు. కానీ ఛాంపియన్స్ ట్రోఫీ విజయం నేపథ్యంలో రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగించాలని బీసీసీఐ భావిస్తున్నట్లు ఓ జాతీయ మీడియా పేర్కొంది. బుమ్రా ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతుండటం కూడా ఇందుకు కారణంగా తెలుస్తోంది. అంతేకాకుండా ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో రోహిత్ శర్మ మెరుగ్గా రాణించాడు. దాంతో ఇంకొన్నాళ్లు రోహిత్ శర్మనే టెస్ట్ కెప్టెన్‌గా కొనసాగించాలని సెలెక్టర్లు నిర్ణయించారట. మరోవైపు 2027 వరకు ఫిట్‌గా ఉండేందుకు రోహిత్ శర్మ ఒక ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. టీమిండియా అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ సాయంతో రోహిత్.. ఫిట్‌నెస్, బ్యాటింగ్‌పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టాడట. 'రోహిత్ ప్రణాళికలో నాయర్ పాత్ర చాలా కీలకం. అని రోహిత్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే.

# సూర్యకుమార్?కు ముంబయి జట్టు పగ్గాలు?

## పాండ్య, బుమ్రా గైర్హాజరీతో నిర్ణయం


2025 ఐపీఎల్?కు రంగం సిద్ధమైంది. మరో వారం రోజుల్లో టోర్నమెంట్? ప్రారంభం కానుంది. మార్చి 22న కోల్?కతా- ఆర్సీబీ మ్యాచ్?తో ఈ ఎడిషన్?కు తెర లేవనుంది. ఈ క్రమంలో ఈసారి ఏయే జట్టుకు ఎవరు కెప్టెన్?గా వ్యవహరించనున్నారో క్లారిటీ వచ్చేసింది. అయితే మోస్ట్? సక్సెస్?ఫుల్ ముంబయి ఇండియన్స్? జట్టు కెప్టెన్సీలో మాత్రం మార్పు జరిగే ఛాన్స్ ఉంది! ఎందుకంటే? ఈ ఎడిషన్?లో ముంబయి మార్చి 23న చెన్నై సూపర్ కింగ్స్?తో తమ తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్?కు చెన్నై చెపాక్ స్టేడియం వేదిక కానుంది. అయితే ఈ మ్యాచ్?లో ముంబయి జట్టుకు రెగ్యులర్ సారథి హార్దిక్ పాండ్య కాకుండా స్టార్ ప్లేయర్? సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్?గా వ్యవహరించే ఛాన్స్ ఉంది. ఆ మ్యాచ్?కు పాండ్య దూరం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.2024 ఎడిషన్?లో ముంబయి మూడుసార్లు స్లో ఓవర్ రేట్?కు గురైంది. ఐపీఎల్ నిబంధనల ప్రకారం సింగిల్ సీజన్?లో ఓ జట్టు మూడు లేదా అంతకంటే ఎక్కువ సార్లు స్లో ఓవర్ రేట్?కు గురైతే, ఆ టీమ్ కెప్టెన్?కు రూ.30 లక్షల జరిమానా, ఒక మ్యాచ్? నిషేధం పడుతుంది. ఈ క్రమంలో గత సీజన్? లీగ్ దశలోనే హార్దిక్ సస్పెన్షన్?కు గురయ్యాడు. అయితే ఆ సీజన్?లో ముంబయి క్వాలిఫైయర్?కు అర్హత సాధించకపోవడం వల్ల, హార్దిక్?పై సస్పెన్షన్ కొనసాగుతూ వచ్చింది. ఇలా ఐపీఎల్? నిబంధనలతో పాండ్యకు షాక్ తగిలినట్లైంది! దీంతో తాజా ఎడిషన్?లో తొలి మ్యాచ్?కు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక వైస్?కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా కూడా గాయం కారణంగా తొలి రౌండ్ మ్యాచ్?లకు దూరం కానున్నాడు. దీంతో పాండ్య, బుమ్రా గైర్హాజరీలో సూర్య కెప్టెన్?గా జట్టును నడిపించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. మరోవైపు జట్టులో మోస్ట్ సక్సెస్?ఫుల్ కెప్టెన్ రోహిత్ శర్మ ఉన్నప్పటికీ, అకడు సారథ్యం బాధ్యతలు తీసుకోకపోవచ్చు. అందుకే మేనేజ్?మెంట్? కూడా సూర్యకే తాత్కాలిక బాధ్యతలు అప్పగించే ఛాన్స్ ఉంది. ఇక మిగిలిన సీజన్? మొత్తానికి హార్దిక్ మళ్లీ కెప్టెన్?గా



వ్యవహరిస్తాడు.

ముంబయి జట్టు ఐపీఎల్ 2025 :
రోహిత్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్య, తిలక్ వర్మ, ట్రెంట్ బౌల్ట్, నమన్ ధీర్, రాబిన్ మింజ్, కరణ్ శర్మ, దీపక్ చాహర్, ర్యాన్ రికెల్టన్, విల్ జాక్స్, అశ్వని కుమార్, మిచెల్ సాంట్నర్, రీస్ టోప్లీ, శ్రీజిత్, రాజ్ అంగద్ బావా, బెవాన్ జాకబ్స్, వెంకట పెన్మెట్సా, అర్జున్ తెందూల్కర్, లిజాడ్ విలియమ్స్, వింగేష్ పుత్తూరు, ముజీబ్ అర్ రహ్మాన్

## నా దినచర్య, అభ్యాసాన్ని మార్చుకున్నా




భారత మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ప్రస్తుతం టీమ్ ఇండియాలో సుపరిచి తమైన పేరు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం యశస్వి జైస్వాల్ స్థానంలో చివరి నిమిషంలో అతన్ని జట్టులోకి తీసుకున్నారు. జట్టులోకి వచ్చినందుకు అతను సెలెక్టర్లు , కెప్టెన్ రోహిత్ శర్మ నుండి విమర్శలను కూడా ఎదుర్కొన్నాడు. అయితే, అతను ఆటతీరుతో అందర్నీ ఆకట్టుకున్నాడు. జట్టు టైటిల్ గెలవడంలో ముఖ్యమైన పాత్ర పోషించాడు. 2021 టీ20 ప్రపంచ కప్ నుంచి టీమిండియా ముం దుగానే నిష్క్రమించిన తర్వాత తనకు బెదిరింపు కాల్స్ వచ్చాయని అతను వెల్లడించిన షాకింగ్ విషయం ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. ఈ సమయంలో అతను తన జీవితంలోని కొన్ని కఠినమైన అనుభవాలను పంచుకున్నాడు. టోర్నమెంట్ నుంచి భారత్ నిష్క్రమించిన తర్వాత, భారతదేశానికి తిరిగి రావద్దని తనను హెచ్చరించారని, చెన్నైలోని తన ఇంట్లో వారిని కూడా బెదిరించినట్లు వరుణ్ వెల్లడించాడు.



## ఈసారి మరింత బలంగా టైటాన్స్


**ఐపీఎల్లో 2022లో ప్రవేశించిన గుజరాత్ టైటాన్స్ జట్టు.. కొద్ది కాలంలోనే తన ఆటతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఆడిన తొలి సీజన్ లో నే విజేతగా నిలిచిన టైటాన్స్.. తర్వాత సీజన్లో రన్నరప్ గా నిలిచింది. ఇక గతేడాది మాత్రం ఎనిమిదో స్థానంలో నిరాశపర్చింది. తొలి రెండు సీజన్లలో అటు బ్యాట్, ఇటు బంతితో కెప్టెన్ గా హార్దిక్ పాండ్యా జట్టును ముందుకు నడిపించాడు. గత సీజన్ లో అతను వెళ్లిపోవడంతో శుభమాన్ గిల్ సారథ్య బాధ్యతలు మోశాడు. ఇక గతేడాది మెగావేలంలో తాము ఎక్కడైతే బలహీనంగా ఉన్నామో, అక్కడ ఫోకస్ పెట్టి, మెరికల్లాంటి ప్లేయర్లను కొనుగోలు చేయడం ప్లస్ పాయింట్. పేపర్ పై చూస్తే చాలా బలంగా కనిపిస్తున్న టైటాన్స్, మైదానంలో అలాంటి ప్రదర్శన చేయాలని ఆ జట్టు అభిమానులు కోరుకుంటున్నారు.**

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
ఆదివారం 16 మార్చి 2025



# నటి హానీ రోజ్ పై తీవ్ర ఆరోపణలు నటి ఫరా శిబిలా

నటసింహం నందమూరి బాలకృష్ణ నటించిన వీరసింహారెడ్డి సినిమాతో ఒక్కసారిగా తెలుగు ప్రేక్షకుల మనసులో స్థానం సంపాదించుకుంది హాట్ బ్యూటీ హనీరోజ్. మలయాళ ఇండస్ట్రీకి చెందిన ఈ ముద్దుగుమ్మ గతంలో తెలుగులో సినిమాలు చేసింది. కానీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేదు. ఆతర్వాత మలయాళం పైనే ఎక్కువ దృష్టి పెట్టింది. అక్కడ వరుసగా సినిమాలు చేసి క్రేజ్ తెచ్చుకుంది. మలయాళంలో హనీ రోజ్ చాలా పాపులర్ నటి. వీరసింహారెడ్డి సినిమా తర్వాత ఈ ముద్దుగుమ్మ మరో సినిమా అనౌన్స్ చేయలేదు. చాలా రోజుల తర్వాత హనీ రాచెల్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా మలయాళంతో పాటు పలు భాషల్లోనూ విడుదల కానుంది. సినిమాలే కాకుండా సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్‌గా ఉంటుంది ఈ బ్యూటీ. హనీ రోజ్ చేసిన అన్ని ఫోటోషూట్‌లు నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి. అంతే కాదు ఈ అమ్మడు సినిమాలతో కంటే షాపింగ్ మాల్స్ ఓపినింగ్స్ తోనే కాలం గడిపేస్తోంది. ఇదిలా ఉంటే తాజాగా హనీ రోజ్ పై ఓ నటి తీవ్ర ఆరోపణలు చేసింది. హనీరోజ్ తప్పుడు దారిలో డబ్బులు సంపాదిస్తుందని ఆమె ఆరోపించింది. ఇంతకూ ఆమె ఎవరంటే ఫరా శిబిలా. నటి ఫరా శిబిలా హనీరోజ్ గురించి మాట్లాడుతూ.. మనపై మనకు నమ్మకం ఉండాలి.అప్పుడే ముందడుగు వేయాలి. ఎవరైనా సరే ప్రతిభను నమ్ముకోవాలి కానీ శరీరాన్ని కాదు. ఇక హనీ రోజ్ ఇప్పుడు శరీరాన్ని చూపిస్తూ డబ్బు సంపాదిస్తోంది అంటూ చెప్పుకొచ్చింది. హనీరోజ్ డ్రస్సింగ్ గురించి నేను మాట్లాడటం లేదు. కానీ ఆమె ఫోటో షూట్స్ లో రకరకాల ఫోజులు ఇస్తూ ఫోటోలు దిగుతుంది. రకరకాల యాంగిల్స్ లో తీసిన ఫోటోలను, వీడియోలను ఆమె స్వయంగా షేర్ చేస్తోంది. ఇన్‌స్టాగ్రామ్ లో అందరూ కూడా తమ శరీరాలను చూపిస్తూ ఎగ్జిబిషన్ పెట్టేస్తున్నారు. హనీరోజ్ కూడా అదే చేస్తుంది అని ఆమె ఆరోపించింది. హనీరోజ్ అమాయకురాలు కాదు. ఆమెకు అన్ని తెలుసు. శరీరాన్ని చూపిస్తూ డబ్బు సంపాదించడం అనేది తప్పు అని నా అభిప్రాయం అని తెలిపింది. మరి దీని పై హాని రోజ్ ఎలా స్పందిస్తుందో చూడాలి.



# తమన్నా బాయ్‌ఫ్రెండ్‌కు అరుదైన వ్యాధి




సీనియర్ నటి తమన్నా భాటియా, బాలీవుడ్ ప్రముఖ నటుడు విజయ్ వర్మ వివాహం చేసుకుంటారని అభిమానులు ఆశగా ఎదురు చూశారు. కానీ ఇప్పుడు షాకింగ్ న్యూస్ ఒకటి వినిపిస్తోంది. చాలా కాలంగా డేటింగ్ లో ఉన్న విజయ్ వర్మ, తమన్నా భాటియా ఇప్పుడు విడిపోయారని వార్తలు పుట్టుకొచ్చాయి. అయితే ఈ వార్తల్లో వాస్తవం లేదని తెలుస్తుంది. మిల్కీ బ్యూటీ తమన్నా ఒకానొక సమయంలో టాలీవుడ్‌ను ఏలింది. వరుసగా సినిమాలు చేసి మంచి క్రేజ్ తెచ్చుకుంది ఈ అమ్మడు. తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరి సరసన సినిమాలు చేసింది. శ్రీ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ చిన్నది.. హ్యాపీడేస్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా తర్వాత తెలుగులో బిజీగా మారిపోయింది. తమన్నా ప్రస్తుతం తెలుగులో సినిమాలు తగ్గించింది. హిందీ మీద ఎక్కువ ఫోకస్ పెట్టింది ఈ చిన్నది. తెలుగులో చివరిగా చిరంజీవి హీరోగా నటించిన భోళాశంకర్ సినిమాలో చేసింది. ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఇదిలా ఉంటే తమన్నా త్వరలోనే పెళ్లి పీటలెక్కనుందని వార్తలు వినిపిస్తున్నాయి. తమన్నా విజయ్ వర్మతో ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. విజయ్ వర్మ ఎవరో కాదు. బాలీవుడ్ నటుడు.. అలాగే నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన ఎమ్‌సీఏ సినిమాలో విలన్ గా నటించాడు. అయితే చాలా కాలంగా ప్రేమలో మునిగి తేలుతున్నారు.

అయితే ఈ ఇద్దరూ ఈ మధ్య విడిపోయారు అంటూ వార్తలు వచ్చాయి. తమన్నా, విజయ్ వర్మ బ్రేకప్ చేసుకున్నారని రూమర్స్ వినిపించాయి. వాటిలో నిజం లేదు అని అంటున్నారు. ఇదిలా ఉంటే విజయ్ వర్మ ఓ అరుదైన వ్యాధితో బాధపడుతు న్నాడని తెలుస్తుంది. విజయ్ వర్మ తనకు విటిలిగో అంటే బొల్లి వ్యాధి ఉందని బహిరంగంగానే తెలిపారు. ఈ వ్యాధి కారణంగా తన చర్మం పై తెల్లటి మచ్చలు ఉంటాయని వివరించారు.

# ఆమెలో నాకు అదే నచ్చింది





కొత్త గర్ల్‌ఫ్రెండ్ గురించి చెప్పిన అమీర్‌ఖాన్


బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ ఆమీర్ ఖాన్. సినిమాలతో పాటు తన వ్యక్తిగత జీవితంతోనూ నిత్యం వార్తల్లో నిలుస్తోన్న ఆయన ఇప్పుడు మరోసారి నెట్టింట ట్రెండ్ అవుతున్నారు. ఇప్పటికే రెండు సార్లు పెళ్లి చేసుకుని, తన ఇద్దరు భార్యలకు విడాకులు ఇచ్చేసిన ఆమిర్ ఖాన్ జీవితంలోకి మళ్లీ కొత్త ప్రేమ ప్రవేశించిందని వార్తలు వైరల్ అవుతున్నాయి. ఆమీర్ ఖాన్ ఓ యువతితో డేటింగ్ చేస్తున్నాడని టాక్ వినిపిస్తుంది. ఆమె పేరు గౌరి. ఆమీర్ ఖాన్ రీసెంట్ గా తన 60వ పుట్టినరోజు సందర్భంగా కొత్త స్నేహితురాలిని పరిచయం చేశాడు. ఇప్పుడు గౌరి ఆమిర్ ఖాన్ లో తనకు నచ్చిన విషయాన్ని వెల్లడించింది. ఈకామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. ముందుగా ఆమీర్ ఖాన్ మాట్లాడుతూ.. గౌరీలో తనకు నచ్చిన విషయాన్ని వెల్లడించాడు. ' గౌరికి ఆ లక్షణాలు ఉన్నాయి అనిఆమీర్ ఖాన్ అన్నారు. అలాగే గౌరీ మాట్లాడుతూ.. 'నాకు మంచి వాడు, సౌమ్యుడైన, శ్రద్ధగల వ్యక్తి అవసరం.' "అప్పుడు నేను ఆమీర్ ఖాన్ ను కలిశాను" అని గౌరి తెలిపింది. ఆమీర్ ఖాన్ , గౌరీ 25 సంవత్సరాలుగా ఒకరికొకరు తెలుసు. 25 సంవత్సరాలుగా తెలిసినప్పటికీ ఇద్దరి మధ్య అంతగా మాటలు ఉండేవి కాదు. "మేము ఒకటిన్నర సంవత్సరం క్రితం మళ్ళీ పరిచయమయ్యాము" అని ఆమీర్ ఖాన్ అన్నారు.

# ఆ ఇద్దరు నిర్మాతలకు హ్యాండించిన సన్నిడియోల్

బాలీవుడ్‌లో ఏ హీరో కు ఎప్పుడు టైమ్ వస్తుందో చెప్పడం కష్టం. అగ్ర కథానాయకులుగా రాణించిన వారు... ఒక్కసారిగా తెర మాటుకు వెళ్ళిపోతుంటారు. 'ఇక ఈ హీరో పని అయిపోయింది' అనుకున్న సమయంలో సీనియర్ హీరోలు ఊహించని విజయంతో తెర మీదకు వస్తున్నారు. ప్రస్తుతం సన్నీ డియోల్ పరిస్థితి ఇదే. సన్నీ డియోల్ కు ఇక విజయం దక్కడం కష్టమని అంతా అనుకుంటున్న టైమ్ లో 'గదర్ -2' సినిమాతో అమాంతంగా రూ. 500 కోట్ల క్లబ్ లో చేరి 'సన్నీ ఈజ్ బ్యాక్' అనిపించుకున్నాడు. అయితే 'గదర్ -2' సక్సెస్ తర్వాత సన్నీ డియోల్ ప్రాధాన్యతలు మారిపోయాంటూ కొందరు వాపోతున్నారు. 'గదర్ -2' చిత్రానికి ముందు సన్నీ కొన్ని సినిమాలు అంగీకరించాడు. అందులో ఒకటి 'సూర్య'. ఇది మలయాళ చిత్రం 'జోసఫ్'కు రీమేక్. కమల్ ముకుత్ నిర్మిస్తున్న ఈ సినిమా దాదాపు ఎనభై శాతం షూటింగ్ అయిపోయింది. కానీ నిర్మాణపరంగా జరిగిన జాప్యంతో ఈ మూవీ వెనక్కి వెళ్ళిపోయి 'గదర్ -2' ముందు కొచ్చింది. 'గదర్ -2' తర్వాత 'సూర్య' ను పూర్తి చేస్తానని సన్నీ చాలా సార్లు చెప్పారు. కారణాలు ఏవైనా... అది మాత్రం జరగలేదు. విశేషం ఏమంటే మలయాళ చిత్రం 'జోసఫ్' ను తెలుగు, తమిళ, కన్నడ భాషల్లోనూ రీమేక్ చేశారు. తెలుగులో దీనిని 'శేఖర్' పేరుతో రాజశేఖర్ రీమేక్ చేయగా, జీవిత డైరెక్ట్ చేసింది. బట్.. మూవీ ఇక్కడ పరాజయం పాలైంది. సన్నీ డియోల్ పక్కన పెట్టిన మరో ప్రాజెక్ట్ 'బాప్'. కానీ సన్నీ డియోల్ విషయంలో మాత్రం అలా జరగడం లేదు. 'బాప్' సినిమాలో సన్నీ తో పాటు సంజయ్ దత్, జాకీ ష్రాఫ్, మిథున్ చక్రవర్తి కీలక పాత్రలు పోషించారు. సినిమా షూటింగ్ దాదాపు పూర్తయిపోయిందని, ఈ సీనియర్ స్టార్స్ కాంబోలో కొన్ని సన్నివేశాలు మాత్రమే చిత్రీకరించాల్సి ఉందని దర్శకుడు అహ్మద్ ఖాన్ చెబుతున్నాడు. కానీ సన్నీ డేట్స్ కేటాయించక పోవడం వల్లే జాప్యం జరుగుతోందని ఆయన వాపోతున్నాడు.



# రాబిన్‌హుడ్ చిత్రంలో డేవిడ్‌వార్నర్ ఫస్ట్‌లుక్




హిట్టు ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా వరుస సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు నటుడు నితిన్. ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'రాబిన్‌హుడ్'. వెంకీ కుడుముల దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రంలో ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ అతిథి పాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాబిన్‌హుడ్ చిత్రంలోని వార్నర్ ఫస్ట్‌లుక్‌ను నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఇవాళ విడుదల చేసింది. 'బౌండరీ నుంచి బాక్సాఫీస్‌కు వస్తున్న వార్నర్‌కు స్వాగతం' అంటూ పోస్టర్‌ను పంచుకుంది. ప్రస్తుతం ఈ పోస్టర్ వైరల్ అవుతోంది. భీష్మ సినిమా తర్వాత నితిన్ వెంకీ కుడుముల కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. శ్రీలీల కథానాయిక. ఈ సినిమా మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ తగ్గరపడుతుండటంతో వరుసగా ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్. ఇక ప్రమోషన్స్‌లో డేవిడ్ వార్నర్ కూడా పాల్గొంటాడని వెంకీ కుడుముల ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ సినిమాలో రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

Printed Published and owned by Polagoni Rajesh Printed at PMRPublications, Ranga Reddy (Dist), Telangana 50150. at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh. www.sai suryaadaily.com